# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 9 జూలై 2025 | ■ 12 పేజీలు




## మళ్లీ పులి భయం

- పులి దాడిలో లేగదూడ మృతి
- పెద్దపులి సంచారంతో కలకలం
- కాసిపేట అడవుల్లో ఘటన
- భయాందోళలో సమీప గ్రామస్తులు..

12లో

ప్రజా సమస్యల పరిష్కారానికే

## మార్నింగ్ వాక్



ప్రజా సమస్యల పరిష్కారానికే మార్నింగ్ వాక్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం పొన్కల్ గ్రామంలో మార్నింగ్‌వాక్ నిర్వహించారు.

ఎరువుల కృత్రిమ కొరతపై అనుమానాలు



ఎరువుల కృత్రిమ కొరతపై నిన్న 'ప్రభాత సమాచారం'లో ప్రచురితమైన కథనం

- సబ్సిడీ యూరియా పక్కదారి..
- వ్యవసాయ శాఖ తీరుపై అనుమానాలు
- స్టాక్ లేదంటూ అధిక ధరకు విక్రయాలు
- నిల్వలున్నాయంటున్న వ్యవసాయశాఖ
- అనుకూలమైన దుకాణాలకే సరఫరా..
- అక్రమ రవాణాపై చేతులెత్తేసిన అధికారులు
- హాకా సెంటర్‌లో డంపు చేయాల్సి ఉండగా ఫర్టిలైజర్స్ వాహనాల్లోకి తరలించిన వైనం..
- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న యువకులు
- సమాచారమిచ్చినా స్పందించని సిబ్బంది
- తాజాగా ఆదిలాబాద్ జిల్లాలో 150 బ్యాగుల్లో మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న యూరియా స్వాధీనం
- ప్రభుత్వ అనుబంధ సంస్థ హాకా ఉద్యోగుల అక్రమ నిర్వాకం
- ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు రైతుల సమాచారంతో దాడి చేసి రెండు వాహనాలను పట్టుకున్న జైనథ్ పోలీసులు





6లో



# పక్కదారి పడుతున్న ఎరువులు





■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

విత్తనం నాటిన దగ్గరి నుంచి, రైతుకు కష్టాలు తప్పడం లేదు. ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నా... వ్యాపారుల మాయాజాలం ఆగడం లేదు. విత్తనాల కొరత, నకిలీల బెడద వెంటాడుతుంటే... రైతులకు అందాల్సిన ఎరువులు కూడా... పక్కదారి పడుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అన్నదాతల పరిస్థితి... దయనీయంగా మారింది. జిల్లా రైతులకు రాయితీపై ఎరువులు సరఫరా చేసే బాధ్యతను ప్రభుత్వం.. పీఏసీఎస్, డీసీఎంఎస్, ఆగ్రోస్ సేవా కేంద్రాలతోపాటు హాకా (హైదరాబాద్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ అసోసియేషన్) కేంద్రాలకు అప్పజెప్పింది. జిల్లాలోని పలు హాకా కేంద్రాల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తూ, పక్కదారి పట్టిస్తున్నారు. టన్నుల కొద్దీ ఎరువులను వ్యాపారులకు విక్రయించి స్వాహా పర్వానికి పాల్పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తాజా మహారాష్ట్రకు రెండు వ్యాన్‌లలో యూరియాను తరలిస్తున్నండగా ఆదిలాబాద్ పోలీసులు పట్టుకోడం ఘటనలకు వీటికి అద్దం పడుతున్నాయి.



ఆదిలాబాద్ జిల్లాలో 150 బ్యాగుల్లో మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న యూరియా



12

## జీవో నెం.49తో ఆదివాసీ హక్కులకు విఘాతం

- జీవో 49ను రద్దు చేసి ఆదివాసీ హక్కులను కాపాడాలి..
- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కోరిన మాజీ ఎంపీ సోయం బాపూరావు, ఆదివాసీ నేతలు

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ కన్జర్వేషన్ జోన్ పేరిట జారీచేసిన జీవో నెం.49 ఆదివాసీ హక్కు లకు విఘాతం కలిగిస్తుందని, ఈ జీవో అమలు అయితే ఆదివాసీ గిరిజనుల మునుగడ ప్రశ్నార్థకంగా మారనుందని మాజీ ఎంపీ, ఆదివాసీ సంఘాల ఉద్యమ నేత సోయం బాపూరావు అన్నారు. మంగళవారం మధ్యా హ్నం తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఆదివాసీ సంఘాల నేతలు రాజు భవన్ లో కలిసి ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.49ను రద్దు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు.

## పద్ధతి మార్చుకోండి

■ ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

బోధ్ యోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనాన్ని పరిశీలించి కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలో వైద్య అందుతునన సేవలను అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహిస్తున్న వారి వివరాలు, రికార్డులను పరిశీలించారు.



## గురుపౌర్ణమి ఉత్సవాలు ప్రారంభం



12

- సరస్వతీ అమ్మవారికి ప్రత్యేక పూజలు
- వేదవ్యాస మహర్షికి ఆరాధనోత్సవం
- అమ్మవారి దర్శనానికి తరలిస్తున్న భక్తులు
- ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ఏర్పాట్లు చేసిన ఆలయాధికారులు
- మూడు రోజుల పాటు ఉత్సవాలు..

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చదువుల తలి కొలువైన బాసర శ్రీజ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి సన్నిధిలో మంగళవారం వైభవంగా గురుపౌర్ణమి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున అమ్మవారి ఆలయంతో పాటు శ్రీ వేదవ్యాసా ఆలయంలో మహర్షికి అర్చకులు వేద పండితులు ప్రత్యేక అభిషేక అర్చన పూజలు నిర్వహించారు. అనంతరం వేద పారాయణం నిర్వహించారు. మూడు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయి.

# ఆస్పత్రి సిబ్బంది పద్ధతి మార్చుకోవాలి

- సమయ పాలన పాటించకుంటే చర్యలు తప్పవు
- బోథ్ ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేసిన కలెక్టర్
- విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి
- ప్రతీ ఒక్కరు విధిగా మొక్కలు నాటాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా







**బోథ్, జూలై 8 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనాన్ని పరిశీలించి కాంట్రాక్టర్‌తో మాట్లాడి తొందరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు. అంతేగాకుండా ఆస్పత్రిలోని ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహిస్తున్న వారి వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, వైద్యులు సమయానికి హాజరు కావాలని లేకుంటే వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ అన్నారు. అంతేగాకుండా విధులకు హాజరవుతున్న సిబ్బంది పనితీరు తెలుసుకునేందుకు త్వరలో బయోమెట్రిక్‌ను ఆస్పత్రిలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. అయితే ఆసుపత్రిలో విధులు నిర్వహించే సిబ్బందికి ఇబ్బందులు తలెత్తకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అక్కడే ఉన్న ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌కు సూచించారు. కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, పసుల చంటి, అధికారులు, తదితరులు ఉన్నారు. అనంతరం ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా, బోథ్ రెసిడెన్షియల్ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్కూల్ గ్రంథాలయం, విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సిక్ రూంను పరిశీలించారు. వన మహోత్సవం సందర్భంగా, కలెక్టర్ రెసిడెన్షియల్ స్కూల్, పొచ్చెర రెడ్డి ఫంక్షన్ హాల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ఆయన విద్యార్థులకు చైతన్య వాహిని కలిగించారు. ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా ప్రతీ రోజు ఒక అంశం పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతున్న సందర్భంగా మంగళవారం న్యూట్రిషన్ డే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులకు విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు కలిగిన ఆహారం గురించి అవగాహన కల్పించారు. ఆరోగ్య దినచర్యలు, శుద్ధినీటి ప్రాముఖ్యత, వ్యక్తిగత శుభ్రతపై కూడా విద్యార్థులను చైతన్యవంతం చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ రాజర్షి షాను రెసిడెన్షియల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సంగీత విద్యార్థులతో స్వాగతం పలికారు. విద్యార్థులు పౌష్టికాహారం స్క్రిప్ట్ పై ప్రదర్శించిన తీరు ఆకట్టుకున్నాయి. అనంతరం గ్రంథాలయాన్ని సందర్శించి విద్యార్థులకు సంబందించిన అన్ని బుక్స్‌తో పాటు తెలుగు, ఇంగ్లీష్ వార్త పేపర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కార్యక్రమంలో డీఈఓ శ్రీనివాస్, సుభాష్ చందర్, అజయ్ రిసోర్స్ పర్సన్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

# ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి భూమి పూజ





- అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- అభివృద్ధి పనులకు భూమిపూజ
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్, జూలై 8 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడమే ధ్యేయంగా దశలవారీగా పనులు చేపడతామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మండలంలో మంగళవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పర్యటించి అన్ని సమస్యలను గుర్తిస్తున్నామన్నారు. అవసరమైన పనులను గుర్తించేందుకు ఇప్పటికే అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రతిపాదనలు రూపొందిస్తున్నామన్నారు. నియోజకవర్గానికి నిధుల కేటాయింపులో ప్రాధాన్యం ఇస్తామని సీఎం హామి ఇచ్చారన్నారు. గత 15 ఏళ్లలో చేయని పనులను చేస్తున్నామన్నారు. మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రంను ప్రారంభించినారు. ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. మస్కాపూర్‌లో వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటినారు. బాధనకుర్తిలో ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దయానంద్, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం,మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్న, నాయకులు కడార్ల గంగ నర్సయ్య, రాజేందర్, శంకర్, మునీర్, శ్రీనివాస్, సత్యనారాయణ, ప్రత్యేక అధికారి జీవరత్నం, ఎంపీడీవో సునీత, తహాసిల్దార్ సుజాత పాల్గొన్నారు.



## జన్నారంలో వైఎస్సార్ జయంతి

**జన్నారం, జూలై 8 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి ఏపీ మాజీ సీఎం డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో జన్నారం ప్రభుత్వ హాస్పిటల్ లో పేషెంట్లకు బ్రెడ్, పండ్ల పంపిణీ చేశారు. అనంతరం రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సేవ చేసిన సేవలను కొనియాడారు. పేదల గుండెల్లో నిలిచిన మహానేత రాజశేఖర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, గుర్రం మోహన్ రెడ్డి, మచ్చ శంకరయ్య, అజ్మీరా నందు నాయక్, మామిడిపల్లి ఇందయ్య, దాముక కరుణాకర్, గంగన్న యాదవ్, గంగన్న, దుమల్ల ప్రవీణ్, కంప సుధీర్ కుమార్,గాజుల సత్తయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు సీఐల బదిలీ

**మంచిర్యాల, జూలై 8 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పని చేస్తున్న ముగ్గురు సీఐలను బదిలీ చేస్తూ తెలంగాణ మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ దేవయ్యను తాండూర్ సర్కిల్ కు బదిలీ అయ్యారు. తాండూర్ సీఐ కన్నం కుమారస్వామిని ఇటీవల ఖమ్మం జిల్లా మధిర సర్కిల్ సీఐ గా బదిలీ చేయాగా, ఆ ఉత్తర్వులను రద్దు చేస్తూ, మల్టీ జోన్-1 ఐజి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఐజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ రూరల్ సీఐ కుచన శ్రీనివాస్ రావును బెల్లంపల్లి వన్ టౌన్ సీఐగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## చెరువుల మరమ్మతులకు
## రూ. 9 కోట్ల 44 లక్షల నిధులు

**ముథోల్, జూలై 8 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గంలో 18 చెరువుల మరమ్మతులకు 9 కోట్ల 44 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. కుభీర్ మండల కేంద్రంలోని వర్నిచెరువుకు 44.65 లక్షలు, సౌన్లి చెరువుకు 35.10 లక్షలు, బొంద్రట్ చెరువుకు 35.70 లక్షలు, మొలచెరువుకు 23 లక్షలు బాకోట్ చెరువుకు 16.70 లక్షలు, హావర్గ పెద్ద చెరువుకు 13.70 లక్షలు, ఇలేగాం కొత్త చెరువుకు 25.10 లక్షలు, రాజురా చెరువుకు 17 లక్షలు, పార్డీ బి.మల్లెపల్లి చెరువుకు 7.90 లక్షలు, బ్రహ్మన్ గావ్ పెద్ద చెరువుకు 3 లక్షలు, దోడర్న రిజర్వాయర్ కు 66.70 లక్షలు, హిప్నల్లి ఎల్



బి ట్యాంక్ కి 89.40 లక్షలు, ముథోల్ శేట్పెల్లి రువి చెరువుకు 71.50 లక్షలు, బెంబర్ చెరువుకు 49.6 లక్షలు, బిద్రెల్లి లబ్ది రోడ్ చెరువుకు కోటి 15 లక్షలు, మస్నద్ లిఫ్ట్ కు కోటి 78 లక్షలు, బాసర లిఫ్ట్ కు కోటి 30 లక్షలు, పెద్ద చెరువు గొల్లమాడకు 25 లక్షల నిధులు వచ్చాయని తెలిపారు. త్వరలో టెండర్ ప్రక్రియ చేపట్టి పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు సన్మానం

**నిర్మల్, జూలై 8 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఉత్తమ బాలికలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ ఆధ్వర్యంలో సన్మానం చేసి అభినందించారు. అంతకుముందు పోషకుల సమావేశం నిర్వహించి ప్రతిరోజు తమ పిల్లలను తప్పనిసరిగా బడికి హాజరైనట్టు చూడాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## పాఠశాల అభివృద్ధిలో
## పోషకులను భాగస్వామ్యం చేయాలి

**కడెం, జూలై 8 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో పోషకులను భాగస్వామ్యం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. మంగళవారం కడెం మండలంలోని లింగాపూర్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులకు సమయపాలన పాటించాలని విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. ప్రతినెల పోషకుల సమావేశం నిర్వహించి పాఠశాల అభివృద్ధిపై చర్చ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రవీణ్ కుమార్ నరసయ్య పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





### ప్రతి ఒక్కరు బాధ్యతగా

# మొక్కలు నాటి సంరక్షించాలి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- మెనూ ప్రకారం పౌష్టికాహారం అందజేయాలి
- విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి
- కస్తూరిభా భవన నిర్మాణ పనులు వేగిరం చేయాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జైపూర్, జూలై 8 (ప్రభాత సమాచారం)**

ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ మండలం పెగడపల్లి, టేకుమట్ల గ్రామాలలో ఏర్పాటు చేసిన వన మహోత్సవం-2025 కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మండల తహశిల్దార్ వనజారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుర్రం సత్యనారాయణ, విద్యార్థులతో కలిసి హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం-2025 కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. మొక్కలు నాటి వృక్షాలుగా అభివృద్ధి చెందితే వాతావరణ సమతుల్యత కాపాడటంతో పాటు భావి తరాలకు సహజ సిద్ధమైన మంచి పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను ఆయా శాఖల అధికారులు పూర్తి స్థాయిలో సాధించే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పెగడపల్లి గ్రామంలో 1000 మొక్కలు, టేకుమట్ల గ్రామంలో 600 మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించి తరగతి గదిలో విద్యార్థినులతో మాట్లాడి వారి పఠనా సామర్థ్యాలను పరిశీలించారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి



పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా



కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### దివంగత ముఖ్యమంత్రి

## వైఎస్ఆర్‌కు ఘన నివాళి

**మందమర్రి, జూలై 8 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ జయంతి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు సొత్కు సుదర్శన్, పైడిమల్ల నర్సింగ్ లు మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టి 2004 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కీలకపాత్ర వహించారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు ఆరోగ్యశ్రీ, రెండు రూపాయలకే కిలో బియ్యం, ఫీజు రియంబర్స్ మెంట్, వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి పథకాలను ప్రతి ఇంటికి అందించిన ఘనత వైఎస్ఆర్ కే దక్కుతుందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్‌మెంట్ ఇచ్చి ఎంతోమంది ఉన్నత విద్యను అభ్యసించడానికి తోడ్పాటును అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్, సేవా దళ్ పట్టణ అధ్యక్షులు, సొత్కు ఉదయ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కడలి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మాయ తిరుపతి యాదవ్, సీనియర్ నాయకులు శంకర్, గోగుల రాజయ్య, ఎర్ర రాజు, ముదారపు శేఖర్, విజయ్, షరీఫ్, రాచర్ల రవి, బీరం శ్రీనివాస్, పోలు సంపత్, రాకం సంతోష్, రంజిత్, నాంపల్లి వేణుగోపాలచారి,రాజేష్‌లు పాల్గొన్నారు.

# వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించండి

### ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా





**ఆసిఫాబాద్, జూలై 8 (ప్రభాత సమాచారం)**

ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఐటిడిఏ పిఓ కుష్బు గుప్తా ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బాలురు గిరిజన ఆశ్రమ పాఠశాలను పిఓ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలన్నారు సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలనీ అన్నారు. వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిలువకుండా నిత్యం పారి శుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పూరేళ్ల లక్ష్మణ్ సేవలు మరువలేనివి

### మాజీ సర్పంచ్ విగ్రహావిష్కరణ

**దండేపల్లి, జూలై 8 (ప్రభాత సమాచారం)**

మండల ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి నర్సాపూర్ మాజీ సర్పంచ్ లక్ష్మణ్ అని పలువురు కొనియాడారు. మంగళవారం లక్ష్మణ్ జయంతి సందర్భంగా నర్సాపూర్‌లో మండల కాంగ్రెస్, భారాస నాయకులు, గ్రామ పెద్దలు ఆయన విగ్రహావిష్కరణ చేశారు. పలువురు మాట్లాడుతూ.. అందరూ ఎంతో ఆవేదనతో ఇక్కడికి వచ్చారని, గ్రామంలోని ప్రతి ఒక్కరూ లక్ష్మణ్ ను కుటుంబ సభ్యుడిలా చూశారని. ఆయన సేవలు మరువలేనివన్నారు. పార్టీలకతీతంగా ఎంతోమందికి సేవ చేశారని గుర్తు చేసుకున్నారు. విబేధాలకు దూరంగా, అందరితో ఆత్మీయంగా ఉండే లక్ష్మణ్ చిన్న వయసులోనే మనల్ని విడిచి వెళ్లడం బాధకారమన్నారు. గ్రామ ప్రజల గుండెల్లో ఆయన నిలువెత్తు విగ్రహంలా ఉండిపోతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మేక రఘునాథరెడ్డి,




న్యాయవాది గాండ్ల సత్యనారాయణ.ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు నవీణ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ముత్యాల శ్రీనివాస్. మున్నూరు కాపు మండల నాయకులు గాండ్ల సత్యనారాయణ కట్ట వెంకటేష్. లింగారెడ్డి, కుటుంబ సభ్యులు పూరెళ్ళ నాగన్న, సాయి, నరేష్, లక్ష్మణ్, నరసయ్య మరియు మండల, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### కేసీఆర్‌ను కలిసిన

## ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్, జూలై 8 (ప్రభాత సమాచారం)**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కలిశారు. మంగళవారం హైదరాబాద్‌లోని నందినగర్‌లో గల ఆయన నివాసంలో కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఆయన ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.





# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను అందుబాటులో ఉంచాలి

## వివిధ శాఖల అధికారుల సమీక్షా సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జూలై 8 (ప్రభాత సమాచారం)**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అవసరాలకు సరిపడినంత ఇసుకను అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో ఇసుక లభ్యత, వివిధ నిర్మాణాలకు ఇసుక సేకరణ, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ, భూ భారతి చట్టం, సిఎంఆర్ డెలివరీ, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే సంవత్సరం మార్చి నెల వరకు వివిధ ప్రభుత్వ నిర్మాణాలకు అవసరమగు ఇసుక అంచనా అవసరాల నివేదికలను పంపాలన్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక బజార్ లను ఏర్పాటు చేసి, ఆన్ లైన్ విధానంలో విక్రయాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఆన్ లైన్ ఇసుక విక్రయాల విధానం అమలుతో ఇసుక సేకరణలో పారదర్శకత పెరుగుతుందని అన్నారు. దీనికి సంబంధించి ఇసుక నిల్వ ఉంచుటకు తహసిల్దార్లు స్థలాలను గుర్తించాలని అన్నారు. ప్రభుత్వ నిర్మాణాలలో వినియోగించే గ్రానైట్, ఇతర మెటీరియల్ సేకరణకు జీరో పర్మిట్ విధానాన్ని అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు. జీరో పర్మిట్ అర్హత పొందేందుకు సంబంధిత గుత్తేదార్లు తప్పనిసరిగా ఎండిఎల్ లైసెన్సు పొందాలన్నారు. ఈ విధానంలో ప్రభుత్వం అనుమతించిన క్వారీల నుంచే నిర్మాణ ముడి పదార్థాలు పొందాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కొరకు అవసరమగు ఇసుకను లభ్యంగా ఉంచుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలలో ప్రత్యేకించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అవసరాల కోసం అదనపు ఇసుక రీచ్ లను గుర్తించాలని తెలిపారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ, ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని మండలాల్లో ఇసుక ధరలు నియంత్రణలో ఉంచాలన్నారు. అనంతరం భూభారతి చట్టం అమలుపై తహసీల్దారులతో సమీక్షించారు. మండలాల వారిగా భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు, పూర్తి చేసిన ఆన్ లైన్ ప్రక్రియ, జారీ చేసిన నోటీసులు, పరిష్కరించిన భూ సమస్యల వివరాలను తహసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే భూ సమస్యల దరఖాస్తుల ఆన్ లైన్ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. తమ స్థాయిలో త్వరిత గతిన పరిష్కరించదగ్గ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. నోటీసుల జారీ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిష్కారం ఓటిపి, ఈ కేవైసి ప్రక్రియ చేయడం కొరకు అర్జీదారులకు ముందుగానే సమాచారం ఇవ్వాలన్నారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి వరకు పూర్తిచేసిన, మిగిలి ఉన్న సిఎంఆర్ ప్రక్రియ కు సంబంధించి వివరాలను మిల్లుల వారిగా సమీక్షించారు. సిఎంఆర్ డెలివరీ వెనుకబడి ఉన్న మిల్లర్లకు నోటీసులు జారీ చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలన్నారు.



రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించాలని స్పష్టం చేశారు. మిల్లర్ల ఆస్తులను జప్తు చేసి, వేలం వేయాలని తెలిపారు. రేషన్ కార్డుల ఆమోదం ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని అన్నారు. మండలాల వారిగా రేషన్ కార్డుల ఆమోదం ప్రక్రియ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ రకాల పౌర సేవల ధృవీకరణ పత్రాల జారీలో ఆలస్యం చేయకూడదని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ దరఖాస్తులను వెంట వెంటనే పరిశీలించి, పై స్థాయికి పంపాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఏడి మైన్స్, జియాలజి రవీందర్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, భూగర్భజలాల శాఖ అధికారి శ్రీనివాస బాబు, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, మేనేజర్ సుధాకర్, తహసిల్దార్లు, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మొక్కు తీర్చుకున్న వేటూరి సత్యనారాయణ

**మందమర్రి, జూలై 8 (ప్రభాత సమాచారం)**

మాజీ ప్రభుత్వ విప్, నల్లా ఓదెలు పూర్తి ఆరోగ్యంతో ఇంటికి చేరడంతో కాంగ్రెస్ నాయకులు, ఓదెలు అభిమాని వేటూరు సత్యనారాయణ పట్టణంలోని కోరేగట్టు హనుమాన్ ఆలయంలో మంగళవారం తన మొక్కుబడి తీర్చుకున్నారు. ఓదెలు ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందగా, ఆయన పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా ఇంటికి చేరుకోవడంతో మండలంలోని అందుగుల పేట గ్రామంలోని కోరెగట్టు అంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడి తీర్చుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, “మనసారా మొక్కుకున్న మొక్కుబడి తీర్చుకోవడం భక్తికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారా లింగన్న, గజ్జెల్లి లక్ష్మణ్, బండారి సత్యనారాయణ, వాసాల శంకర్, సంగి సంతోష్, ఎం నరసయ్య, వేల్పుల రవి, ఆవునూరి పోశం, తుంగపిండి శంకర్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతుల కోసం

# నివేదికలను సిద్ధం చేయాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జూలై 8 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో తక్షణ మరమ్మతుల కోసం అవసరమైన నివేదికలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాలలలో వివిధ మరమ్మత్తుల పనుల నిర్వహణ పై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలల్లో మరుగుదొడ్లు, పైకప్పులు (స్లాబ్), ప్రహరీ గోడలు తదితర మౌలిక సదుపాయాలకు సంబంధించిన మరమ్మతులపై స్పష్టమైన అంచనాల నివేదికలను తక్షణం రూపొందించాలని ఆదేశించారు. అత్యవసరంగా అవసరమైన పనులను మంజూరైన నిధులతోనే పూర్తిచేయాలని సూచించారు.



ఇప్పటికే శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల కూల్చివేతను దశలవారీగా చేపడుతున్నట్టు తెలిపారు. భవిత కేంద్రాల్లో దివ్యంగా పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, కేజీబీవీ సమన్వయకర్త సలోమి కరుణ, అధికారులు ప్రవీణ్, రాజేశ్వర్ పాల్గొన్నారు.



## విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**బెజ్జూర్, జూలై 8 (ప్రభాత సమాచారం)**

విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఏటీడీవో శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల గిరిజన ఆశ్రమం పాఠశాలను ఏటిడిఓ సందర్శించారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత శుభ్రత పాటించాలని వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు సమస్యలు ఉన్నట్లయితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి నట్లయితే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చిన్నపాటి సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారని ప్రధాన ఉపాధ్యాయుడు దినకర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని ఏటీడీఓ తెలిపారు. చిన్నపాటి సమస్యలను సైతం పరిష్కరించుకోకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడంపై సమంజసం కాదన్నారు. పాఠశాల బిల్డింగ్ పై కప్పు నుండి ఊడిపోతున్న పెచ్చులను పరిశీలించారు. పరిసరాలను సందర్శించారు. పాఠశాల పరిసరాలలో పేరుకుపోయిన చెత్తను ట్రాక్టర్ ద్వారా తరలించి, పరిసరాలను పరిశుభ్రంగా చేసి బ్లీచింగ్ పిచికారి చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయులకు చర్యలు తప్పవని తెలిపారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను నాలుగు రోజుల్లో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రికార్డులను విద్యార్థులు సిబ్బంది హాజరు సిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్పి వెంకటేశ్వర్, ప్రధానోపాధ్యాయులు బిక్షమయ్య, ప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

# బంజరు దొడ్డి ఏర్పాటు చేయండి

**బెజ్జూర్, జూలై 8 (ప్రభాత సమాచారం)**

బెజ్జూరు గ్రామ పంచాయతీలో పశువుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శికి గ్రామ వినతి పత్రం అందజేశారు. పశువులు పగలు రాత్రి తేడా లేకుండా విచ్చలవిడిగా రోడ్లపైన తిరుగుతూ ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తూ పంట నష్టం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న పశువులను నియంత్రించేందుకు బంజరు దొడ్డి ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ ప్రజలు పంచాయతీ కార్యదర్శి వైకుంఠంకు వినతిపత్రం అందజేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య



# బాసరలో చోరీలకు పాల్పడిన దుండగులు

**ముథోల్, జూలై 8 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో సోమవారం అర్ధ రాత్రి దొంగలు హల్‌చల్ సృష్టించారు. స్థానిక బొర్ర గణేష్ కాలనీలో గల నాలుగు ఇండ్లలో చిల్లర వస్తువులు, బియ్యం సంచులు, సీలింగ్ ఫ్యాన్లు, ఎత్తుకెళ్లారు. తాళం వేసి ఉన్న ఇండ్లనే లక్ష్యంగా చేసుకొని దుండగులు చోరీలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నాలుగు ఇండ్లలో సామగ్రిని ఎత్తుకెళ్లారు. కాలనీ వాసులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. బాసర ఎస్ఐ శ్రీనివాస్ చోరీ జరిగిన ఇండ్లను పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామన్నారు. ఎవరైనా ఊరికి వెళ్లినప్పుడు ఇంట్లో విలువైన వస్తువులు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎవరైనా అపరిచితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలుపాలన్నారు. ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. దీంతో నేరస్థులను పట్టుకోవడం సులభమవుతుందన్నారు.





## మహారాష్ట్రలో తప్పిపోయి..
## బాసరలో పోలీసుల సంరక్షణలో

ముథోల్, జూలై 8 (ప్రభాత సమాచారం)
మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాకు చెందిన ఇద్దరు పిల్లలను బాసర పోలీసులు సంరక్షించారు. తల్లిదండ్రులతో కలిసి ప్రయాణంలో తప్పిపోయిన ఆరేళ్ల కామాజీ (6) అనే బాలుడు బాసర ఆలయ సమీపంలో ఒంటరిగా ఉండటాన్ని అక్కడి పోలీసులు గుర్తించారు. అలాగే తల్లిదండ్రులతో గొడవ పడి అరుణ్ సంతోష్ (10) అనే బాలుడు ఇంట్లో చెప్పకుండా బాసర వచ్చాడు. గోదావరి నది సమీపంలో ఉన్న ఆ బాలుడిని పోలీసులు గుర్తించి స్టేషన్ కు తరలించారు. ఆ తర్వాత వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. పిల్లలను కాపాడిన పోలీసులను, ఎస్సై శ్రీనివాస్ ను ఎస్పీ జానకి షర్మిల అభినందించారు.

## కళాశాలలో వన మహోత్సవం



ఖానాపూర్, జూలై 8 (ప్రభాత సమాచారం)
ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ పోతరాజు శ్రీదేవి, అధ్యాపకులు మొక్కలు నాటినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ క్షైతం సంతోష్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు సరిత,రాజేశ్వర్, మోహన్, రవిందర్, నగరాజు, శ్రీనివాస్, రమేష్, నరహరి , సత్యనారాయణ, ఆసిఫ్, ఉమేర, బాపు, జాకబ్, సుభాష్, నాన్ టీచింగ్ సిబ్బంది సురేష్, లక్ష్మీ నారాయణ, సిరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి.. వ్యక్తి గల్లంతు

భీంపూర్, జూలై 8 (ప్రభాత సమాచారం)
ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం మత్తడివాగు ప్రాజెక్టులో చేపల వేటకు వెళ్లి ఒకరు గల్లంతయ్యారు. ఆదిలాబాద్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు మధ్యాహ్నం 2 గంటల సమయంలో ప్రాజెక్టు వద్దకు చేపలు పట్టేందుకు కలిసి రాగా.. ఒకరు గల్లంతైనట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న తాంసి పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఏపీఓ మృతికి సంతాపం

మందమర్రి, జూలై 8 (ప్రభాత సమాచారం)
జనగాం జిల్లా పాలకుర్తి మండలం ఉపాధి హామీ పథకం ఏపీఓ కమ్మగాని శ్రీనివాస్ అకాల మృతి పట్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ రాజేశ్వర్, ఏపీఓ రజియా సుల్తానాలు సంతాపం వ్యక్తం చేశారు. దివంగత ఏపీవో శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసీ మధు, టి ఏలు రాజమల్లు, కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీలత ఫీల్డ్ అసిస్టెంట్ గౌరవాధ్యక్షులు లింగయ్యలు పాల్గొన్నారు.



# మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి



### మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్

జైనూర్, జూలై 8 (ప్రభాత సమాచారం)
హరిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ అన్నారు. మార్కెట్ కమిటీ యార్డు ఆవరణంలో మంగళవారం ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి సుమారు ఐదు వందల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకు పచ్చ తెలంగాణ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ముకీద్, మాజీ వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్ , సీనియర్ నాయకులు మేస్రాం అంబాజీ, నాయకులు రాథోడ్ రాందాస్ వసీం, ఆత్రం దత్తు, గేడాం గోపిచంద్, కోటేష్, పంద్ర షేకు, కనక గంగారాం, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఎంపీవో మోహన్, ఈవో కోరేంగ ఆనంద్‌రావ్, ఏపీవో నగేష్, టీఎలు రాజలింగు, సురెందర్‌రెడ్డి, ఆత్మరాం, ఎఫ్ఎ ఆత్రం రవిందర్ తదితరులు పాల్గొన్నారు. కెరమెరి మండలంలో మొక్కలు నాటి సంరక్షించాలని డీఆర్‌డీపీ దత్తారావు అన్నారు. మండలంలోని హట్టి ఆశ్రమ పాఠశాల ఆవరణలో మంగళవారం వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 10 మొక్కలు నాటి వాటి సంరక్షణలో బాధ్యత చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 200 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజద్‌పాషా, ఎంఈవో ప్రకాష్, ఏపీవో మల్లయ్య, ఏపీఎం జగదీష్ తదితరులు పాల్గొన్నారు. చింతలమానేపల్లిలో చెట్లతోనే మానవ మనుగడ అని ఎంపీడీవో సుధాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని బాబాపూర్ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మంగళవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



మందమర్రి, జూలై 8 (ప్రభాత సమాచారం)
వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున వ్యాధుల బారి నుండి ప్రజలను కాపాడేందుకే డ్రైడే కార్యక్రమం చేపడుతున్నట్లు గ్రామ కార్యదర్శి హరీష్ తెలిపారు. మండలంలోని పొన్నారం గ్రామపంచాయతీలో డ్రైడే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలోని పలు వార్డుల్లో పర్యటించి ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండటం మూలంగా కలిగే అనర్థాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉండడం మూలంగా దోమలు వ్యాప్తి చెంది విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామస్తులు తమ ఇంటి పరిసరాలలో, మురుగు కాలువలలో నీరు నిలువ లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, గ్రామస్తులు సురిమిళ్ళ రామచందర్, వేల్పుల శ్రీనివాస్, బొజ్జ రాములు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందజేత

బెల్లంపల్లి, జూలై 8 (ప్రభాత సమాచారం)
కన్నెపల్లి మండలంలో ఓ సామాజిక కార్యకర్త విద్యార్థులకు రూ.3 వేల విలువైన పుస్తకాలను అందజేసి తన సేవా భావాన్ని చాటుకున్నారు. జజ్జరవెల్లి గ్రామ పంచాయతీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సామాజిక కార్యకర్త ఇరుకుల్ల శ్రీనివాస్ విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంకతి తిరుపతి మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు ఈవిధంగా సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి సహకారం విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతోగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఉచితంగా పుస్తకాలు అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు సంగీత, విద్యార్థుల తల్లిదండ్రులు లింగంపల్లి రజిత, భీమేష్, లత, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.






## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కుభీర్, జూలై 8 (ప్రభాత సమాచారం)
సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయా గ్రామాల ప్రజలకు ఎంపీడీవో సాగర్ రెడ్డి, ఎంపీఓ మోహన్ సింగ్ సూచించారు. మంగళవారం వారు మండల కేంద్రం కుభీర్‌తో పాటు మండలంలోని పార్డి(బి), బ్రహ్మేశ్వర్, సేవాదాస్ నగర్ తదితర గ్రామాలలో పర్యటించారు. అపరిశుభ్రంగా ఉన్న ఇండ్ల ఆవరణలోని చెత్తాచెదారం, వర్షపు నీరు నిలిచి ఉండడం, ఇంటి ఆవరణలో టైర్లు పూల కుండీలు, పగిలిపోయిన మట్టి, ప్లాస్టిక్ వ్యర్థాల్లో నిలిచి ఉన్న నీటిని తొలగింప చేశారు. వారం రోజులుగా నిల్వ ఉన్న నీటిలో లార్వా అభివృద్ధి చెందిన దోమలు ప్రబలుతాయని దీంతో కుటుంబ సభ్యులకు జ్వరాలు అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు ఆవరణను శుభ్రం చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో రోడ్లపై గుంతలు ఏర్పడి నీరు నిల్వ ఉండడాన్ని చూసిన వారు గుంతల్లో మొరం వేయించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శుక్ర, మంగళవారాల్లో ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి జ్వరాలు రాకుండా మందు పంపిణీ చేయాలని సూచించారు. వర్షాకాలంలో తీసుకునే ఆహారం వేడివేడిగా ఉండాలని పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను సైతం పాటించాలని పేర్కొన్నారు. అనంతరం రోడ్లను మురికి కాలువలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి ధర్నా

తాండూర్, జూలై 8 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని పోచంపల్లిలో మంగళవారం ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు ధర్నా చేపట్టింది.యువతి కథనం ప్రకారం.... పోచంపల్లి గ్రామానికి చెందిన యువతి అదే గ్రామానికి చెందిన యువకుడు ఏడు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. ప్రియుడిని పెండ్లి చేసుకోమంటే చేసుకోనని ముఖం చాటేస్తున్నాడని యువతి ఆవేదన వ్యక్తం చేసింది. ఇద్దరి ప్రేమ విషయాన్ని ఊరు పెద్ద మనుషుల దగ్గరికి వెళ్లి చెప్పగా వారు కూడా యువకుడిని పిలిచి మందలించారు. ఆ యువకుడు పెద్దమనుషులతో దురుసు మాట్లాడి, యువతి పెళ్లి చేసుకోనని తేల్చి చెప్పాడు. దీంతో యువతి ప్రేమించిన యువకుడితో పెళ్లి జరిపించాలని కోరుతూ ప్రియుడి ఇంటి ముందు ఆందోళనకు దిగింది. తనకు న్యాయం జరిగే వరకు ధర్నా విరమించలేదని భీష్మించుకొని కూర్చుంది.

# యూరియా కోసం రైతులఆందోళన



జైనూర్, జూలై 8 (ప్రభాత సమాచారం)
రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఎరువుల కోసం రైతులకు పడిగాపులు తప్పట్లేదు. కొన్ని చోట్ల రైతులు క్యూలైన్‌లో నిలబడి గంటల తరబడి ఎదురుచూస్తున్నా యూరియా అందడం లేదు. యూరియా మా రైతులకు ఇవ్వరా అంటూ మంగళవారం జైనూరు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రైతులు, మహిళలు రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటానని కల్లబొల్లి మాటలు చెప్పి రైతుల అవసరాలను తీర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రైతులు, మహిళలు నినాదాలు చేశారు. గత వారం రోజులుగా యూరియా వాహనాలు వచ్చినా మాకు మాత్రం యూరియా అందడం లేదని వెంటనే గిరిజన రైతులకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జైనూర్ మండలంలో యూరియా సరఫరా సక్రమంగా నిర్వహించడం లేదని.. యూరియా సక్రమంగా సరఫరా చేసి రైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# పక్కదారి పడుతున్న ఎరువులు

- సబ్సిడీ యూరియా పక్కదారి..
- వ్యవసాయ శాఖ తీరుపై అనుమానాలు
- స్టాక్ లేదంటూ అధిక ధరకు విక్రయాలు
- నిల్వలున్నాయంటున్న వ్యవసాయశాఖ
- అనుకూలమైన దుకాణాలకే యూరియా సరఫరా
- అక్రమ రవాణాపై చేతులెత్తేసిన అధికారులు..
- మానా హాకా సెంటర్‌లో డంపు చేయాల్సి ఉండగా..
- ఫర్టిలైజర్స్ వాహనాల్లోకి ఎక్కించిన వ్యాపారులు
- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న యువకులు
- సమాచారమిచ్చినా స్పందించని అధికారులు
- తాగాజాగా ఆదిలాబాద్ జిల్లాలో 150 బ్యాగుల్లో మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న యూరియా
- ప్రభుత్వ అనుబంధ సంస్థ హాకా ఉద్యోగుల నిర్వాకం
- రైతుల సమాచారంతో పక్కాగా దాడి చేసి రెండు వాహనాలను పట్టుకున్న జైనథ్ పోలీసు సిబ్బంది..

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

**జిల్లా రైతులకు రాయితీపై ఎరువులు సరఫరా చేసే బాధ్యతను ప్రభుత్వం.. పీఏసీఎస్, డీసీఎంఎస్, ఆగ్రోస్ సేవా కేంద్రాలతోపాటు హాకా (హైదరాబాద్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ అసోసియేషన్) కేంద్రాలకు అప్పజెప్పింది. జిల్లాలోని పలు హాకా కేంద్రాల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తూ, పక్కదారి పట్టిస్తున్నారు. టన్నుల కొద్దీ ఎరువులను వ్యాపారులకు విక్రయించి స్వాహా పర్వానికి పాల్పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల చోటు చేసుకున్న ఘటనలు వీటికి అద్దం పడుతున్నాయి.**

ఇటీవల పెంచికల్‌పేట్‌లోని ఓ హాకా కేంద్రం నుంచి 160 టన్నుల యూరియాను బ్లాక్ మార్కెట్కు తరలించి అధిక ధరలకు విక్రయించారు. విషయం బయటకు రావడంతో రైతులతో కలిసి నాయకులు ధర్నా చేశారు. అనంతరం జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టి మమ అనిపించారు. ఇప్పటి వరకు నిర్వాహకుడిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. జిల్లాలో రాయితీపై యూరియా అందించేందుకు ఈ సారి 12 హాకా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాల్లో ఒక్కో బస్తాను (45కిలోలు) రూ.270లకు విక్రయించాల్సి ఉండగా.. రవాణా ఛార్జీల పేరుతో రూ.350-రూ.500ల వరకు విక్రయిస్తున్నారనే ఆరోపణలున్నాయి. అధికారుల అండదండలతో ఎరువులను వ్యాపారులకు నేరుగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఓ వైపు ప్రైవేటులో ఎరువుల ధరలు అధికంగా ఉండడంతో.. ప్రభుత్వం అందించే రాయితీ ఎరువులు పొందేందుకు ఆశగా ఎదురుచూస్తున్న రైతాంగానికి చుక్కెదురవుతోంది. ప్రైవేటులో అధిక ధంలకైనా కొందామంటే.. డీఏపీ, ఇతర ఎరువులు తీసుకుంటేనే యూరియా ఇస్తామని ఆంక్షలు విధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా యంత్రాంగం హాకా కేంద్రాలపై విచారణ చేపట్టి, రాయితీపై అందించే ఎరువులు సక్రమంగా అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. గత నెల 28న వాంకిడి మండలంలోని ఖమాన హాకా కేంద్రానికి యూరియా లోడ్ రాగా.. తరలించకుండా మార్గమధ్యలోనే లోడ్ ఖాళీచేసి మూడు వాహనాలలో నేరుగా వ్యాపారుల గోదాములకు తరలించారు. విషయం తెలుసుకున్నా బీజేవైఎం నాయకులు వెంబడించి వాహనాన్ని పట్టుకున్నారు. ఈ విషయాన్ని బీజేవైఎం నాయకులు పోలీసు, వ్యవసాయ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదు. అధికారులు కనీసం ఘటనా స్థలానికి వచ్చి విచారణ చేపట్టకుండానే సక్రమంగానే తరలుతోందని పేర్కొనడం కొసమెరుపు. ఈ కేంద్రానికి ఇప్పటి వరకు 280 టన్నుల యూరియా వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. రైతులు మాత్రం తమకు అందలేదని వాపోతున్నారు. వాంకిడి టోల్ ప్లాజా వద్ద ఓ ఐచర్ వ్యాన్ ఆగింది. అంతలోనే అక్కడికి మూడు ఫర్టిలైజర్స్ దుకాణాలకు చెందిన వాహనాలు చేరుకున్నాయి. ఖమానా హాకా సెంటర్‌కు చేరవేయాల్సిన యూరియా బస్తాలను ఆ మూడు వాహనాల్లోకి ఎక్కించారు. ఈ విషయం తెలుసుకున్న వాంకిడికి చెందిన కొందరు యువకులు అక్కడికి చేరుకోగానే.. ఆ వాహనాలు వెళ్లిపోయాయి. దీంతో యువకులు వాటి కోసం వాంకిడిలో వెతకగా, ఓ వాహనం పట్టుబడింది. ఆ వాహన డ్రైవర్ దూకి పారిపోయాడు. ఈ విషయాన్ని వ్యవసాయ అధికారులు, విజిలెన్స్ అధికారులకు వారు ఫోన్‌ల ద్వారా సమాచారమందించారు. రాత్రి 10 గంటలైనా వారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఈ క్రమంలో రాత్రి 11 గంటల ప్రాంతంలో హాకా నిర్వాహకుడు కొంత మంది రైతులతో వచ్చి ఆఫ్‌లైన్ బిల్లులు చూపించి ఆ యూరియాను తీసుకుపోయాడు." రైతులకు అందాల్సిన సబ్సిడీ యూరియా పక్కదారి పడుతుందనడానికి ఈ ఘటనే చక్కని ఉదాహరణ. హాకా కేంద్రాలకు చేరాల్సిన సబ్సిడీ యూరియా.. నేరుగా ఫర్టిలైజర్స్ షాపులకు చేరవేసి ఎక్కువ ధరకు విక్రయిస్తూ రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారు. రూ. 270కి ఇవ్వాల్సిన బస్తాను బ్లాక్‌లో రూ. 500 వరకూ విక్రయిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. రైతుల వద్ద డబ్బులు లేక ఉద్దెర తీసుకుంటే.. వాటిపై వడ్డీ కూడా వేస్తున్నారు. జిల్లాలో ఇంత భారీ మొత్తంలో ఎరువుల అక్రమ రవాణా జరుగుతుండగా, అధికారులు తమకు ఫిర్యాదులు అందడం లేదనే సాకుతో చేతులెత్తేస్తున్నారు.



ఆదిలాబాద్ జిల్లాలో 150 బ్యాగుల్లో మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న యూరియా

**అక్రమ రవాణాపై చేతులెత్తేసిన అధికారులు..**

జిల్లాలో రైతులకు అందించాల్సిన సబ్సిడీ యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నా వ్యవసాయ శాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. తిలాపాపం తలాపిడికెడు అన్నట్లుగా.. యూరియా రవాణా వెనుక అధికారుల హస్తమున్నట్లు అనుమానాలు కలుగుతున్నాయి. విత్తనాలు, ఎరువులు అమ్మకాలు ప్రారంభం కాకముందు తనిఖీలు చేస్తూ హడావుడి చేసిన వ్యవసాయ శాఖ, విజిలెన్స్ అధికారులు.. ప్రస్తుతం సాగు ఊపందుకున్న సమయంలో పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ఇటీవల వాంకిడిలోని ఫర్టిలైజర్ షాపులను తనిఖీచేశారు. సోమవారం రెబ్బెన మండలంలోని దుకాణాలను కూడా పరిశీలించారు. కానీ, వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. దీని వెనుక ఆంతర్యమేమిటనేది అర్థం కావడం లేదు. వ్యవసాయ అధి కారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఘటనా స్థలానికి రాలే దని, దీనిపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసు కోవాలని కోరారు.

**రెండు వాహనాలు సీజ్.. ఐదుగురిపై కేసు నమోదు**

ఇదిలా ఉండగా ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై ఇస్తున్న ఫర్టిలైజర్‌ను, తెలంగాణ రైతులకు విక్రయించకుండా అక్రమంగా మోసపూరితంగా వ్యవహరించి బాధ్యతగల హాకా నిర్వాహకులు మహారాష్ట్రకు అధిక ధరలకు అధిక లాభార్జనకు అమ్ముతున్నట్లు రైతుల ద్వారా లభించిన విశ్వసనీయ సమాచారం మేరకు రెండు వాహనాలను సీజ్ చేసి ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. బేల మండలంలో మార్క్ఫెడ్ అనుబంధ సంస్థ హైదరాబాద్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ అసోసియేషన్ ప్రొప్రైటర్ నిందితులు సునీల్, ఉద్యోగి అజయ్‌లు మహారాష్ట్రకు సంబంధించిన ఫెర్టిలైజర్ దుకాణం యజమాని నిఖిల్‌తో ఒప్పందం కుదుర్చుకొని దాదాపు మూడు లక్షల విలువచేసే ఫెర్టిలైజర్‌ను రెండు వాహనాలలో 150 బ్యాగుల్లో యూరియా ను అక్రమంగా తరలిస్తుండగా ఆ రెండు వాహనాలను సీజ్ చేసి, వాహన డ్రైవర్లైన వాంకడే దిలీప్, చిలకలవార్ చంద్రశేఖర్లపై, మొత్తం ఐదుగురిపై బేలా పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు తెలిపారు. ప్రత్యేకంగా రైతుల ద్వారా సమాచారం అందగా త్వరితగతిన స్పందించి జైనథ్ సిఐ డి.సాయినాథ్, బేల ఎస్సై నాగనాథ్ బృందం వారిని పట్టుకున్నారు. ఆదిలాబాద్ డిఎస్పీ ఎస్ జీవన్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలను వెల్లడించారు. బేల పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసినట్టు తెలిపారు. స్వాధీనం చేసుకున్న రెండు వాహ నాలలో 150 బ్యాగుల్లో దాదాపు 67.5 క్వింటల ఫర్టిలైజర్‌ను మహారాష్ట్రకు తరలించకుండా జిల్లా పోలీసు యంత్రాంగం అడ్డుకొని నిర్వాహకులపై కేసు నమోదు చేసిందని తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ సూచనల మేరకు అక్రమంగా వ్యవహరిస్తున్న ప్రతి ఒక్కరిపై జిల్లా పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు హెచ్చరించారు.




ఎరువుల కృత్రిమ కొరతపై
నిన్న 'ప్రభాత సమాచారం'లో ప్రచురితమైన కథనం

---

# నువ్వు కొట్టినట్టు చెయ్యి.. నేను ఏడ్చినట్టు చేస్తా..!

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల వ్యవహారంపై మండిపడ్డ ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్, జూలై 8 (ప్రభాత సమాచారం)**

తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెం డు ప్రజా సమస్యలు చర్చకు రావద్దని ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే విధంగా రాజకీయ సవాళ్లతో ఒకరిపై ఒకరు మీడియా వేదికగా విమర్శించుకుంటున్నారని బీజేపీ ఎమ్మె ల్యే పాయల్ శంకర్ ఫైర్ అయ్యారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ శాసనసభకు నరేంద్ర మోడీ వస్తాడా కిషన్ రెడ్డి వస్తాడా చర్చిస్తామని అంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి చెప్పదలుచుకున్నదొకటే తెలంగాణ శాసనసభకు ప్రధాన మంత్రి రాగలడా ముఖ్యమంత్రికి తెలియదా అని అన్నారు. కూలిన కాళేశ్వరం ఏమైంది, ఫోన్ ట్రాపింగ్ వ్యవహారం ఏమైందని అసెంబ్లీలో మేము స్పష్టంగా అడిగామని అన్నారు. కాళే శ్వరంలో అక్రమంగా సంపాదించిన సొమ్మంతా విదేశాలకు వెళ్ళిందని, గతంలో కాంగ్రెస్ సీబీఐ ఎంక్వైరీ గురించి మాట్లాదిందని, అది ఏమైందని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ప్రభుత్వం శాసనసభలో సమాధానం చెప్పకుండా నేను కోట్టినట్టు చేస్తా.... నువ్వు ఏడ్చినట్టు చెయ్యి...అనే విదంగా ఇరు పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఎద్దేవా చేశారు. సీఎం ఒకటి చెబితే మంత్రులు మరొకటి చేబుతున్నారని, కాంగ్రెస్ మంత్రివర్గంలోనే ఇంత తేడా ఉంటే ఎట్లా అని రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న వాళ్లు సమాధానం చెప్పాలన్నారు.

---

# నిర్మల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి

## నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి




**దిలావర్‌పూర్, జూలై 8 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ నియోజకవర్గం అభివృద్ధికి ఎన్ని నిధులైన తీసుకొస్తానని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం దిలావర్‌పూర్ మండలంలోని మాయాపూర్ గ్రామంలో 30 లక్షలతో నిర్మించే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం సోన్ మండల కేంద్రంలో షాదీ ముబారక్ కళ్యాణ్ లక్ష్మి పథకం కింద మంజూరైన లబ్ధిదారులకు 67 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు సత్యనారాయణ గౌడ్ రావుల రామనాథ్ మార గంగారెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# ఆకు కూరలతో.. ఆరోగ్యం!

## రోగ నిరోధక శక్తి పెంచే ఔషధాలు

పచ్చని ఆకుకూరలు చూడటానికి ఎంతో ముచ్చటగొలుపుతాయి.. వీటిని కూరల్లో ఆరగిస్తే కూడా మానవ శరీరానికి ఎన్నో పోషకాలను అందిస్తాయి.. విటమిన్ల లోపం ఉన్న పిల్లలు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్నవారు, గర్భిణులు ఇలా అందరూ ప్రతి రోజూ తాము తీసుకునే భోజనంలో ఆకు కూరగలను ఉండేలా చూసుకుంటే ఎంతో మేలు చేస్తాయంటున్నారు వైద్యులు.. ఏ ఆకు కూరలు ఎంత వరకు ఉపయోగ పడుతాయో తెలుసుకుందామా..!





### కరివేపకు..

సాధారణంగా వంటకాలలో వినియోగించే కరివేపాకు వల్ల మానవ శరీరానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా క్యాన్సర్ నివారకంగా ఉపయోగపడుతుంది. మలబద్ధక సమస్యతో ఇబ్బందులు పడుతున్నవారికి కరివేపాకు మంచి ఔషధంగా పనిచేస్తుంది. శరీరంలో ప్రముఖ అవయవమైన కాలేయాన్ని ఉత్తేజపరచడంలో కరివేపాకు ముఖ్యపాత్ర పోషిస్తుంది. కరివేపాకును పొడిగా చేసుకుని మనం తినే ఆహారంలో తీసుకుంటే రక్తపోటును అదుపు చేసుకోవచ్చు.



### పాలకూర..

పాలకూర, తోటకూర, పుంటికూర వంటి ఆకు కూరల్లో పుష్కలంగా అన్ని రకాల బీ కాంప్లెక్స్ విటమిన్లు ఉంటాయి. ఈ ఆకు కూరలు ముఖ్యంగా చర్మవ్యాధుల నిరోధానికి, రక్తహీనత కాకుండా తోడ్పడతాయి. అదేవిధంగా పలు ఆకు కూరలు తినడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది.



### చేమకూర..

చేమకూర శరీరంలోని ఎటువంటి రాయినైనా కరిగించే గుణం ఉంటుంది. కిడ్నీ వ్యాధి ఉన్నవారు చేమకూర లేదా చామగడ్డతో తయారు చేసిన వంటకాలను అధిక మొత్తంలో తీసుకుంటే మంచిది. మూలవ్యాధికి ఈ కూర మంచి విరుగుడు. తరుచూ వాడితే మూల వ్యాధిని నివారించవచ్చును.



### కొత్తమీర..

ప్రతి వంటకంలో వినియోగించే కొత్తిమీర మనిషి ఆహారరుచిని పెంచేందుకు ఉపయోగపడుతుంది. కొత్తిమీరను ఉపయోగించి చేసే కూరగాయ వంటకాలు నోటికి రుచిని కలిగిస్తాయి. అదేవిధంగా విరేచనాలతో బాధపడేవారు కొత్తిమీరను తింటే ఉపయోగంగా ఉంటుంది. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో కొత్తిమీర ప్రముఖపాత్ర పోషిస్తుంది.



### చింతచిగురు..

చింత చిగురు ఇష్టపడని వారంటూ ఉండరు. చింత చిగురుతో తయారు చేసిన మాంసం, చికెన్ వంటకాలు భలే రుచిగా ఉంటాయి. చింత చిగురులో విటమిన్-సీ అధికంగా ఉంటుంది. కాబట్టి రక్తశుద్ధితో పాటు కాలేయానికి పుష్టినిస్తుంది. అంతే కాకుండా పైత్యం, వికారాలు, మచ్చలను కూడా నివారిస్తుంది. ఉదయం అరకప్పు చింత చిగురు రసం తాగితే పచ్చకామెర్లు మాయం అవుతాయి. అలాగే లాలాజల గ్రంధిని ఉత్తేజపరుస్తుంది. నోటికి రుచిని అందిస్తుంది.





### పొన్నగంటి కూర..

పొన్నగంటి కూర గ్రామీణ ప్రాంతాల చేలో విరివిగా లభిస్తుంది. అన్ని ఆకు కూరల్లోకెల్ల ఇందులో అధిక విటమిన్లు ఉంటాయి. ముఖ్యంగా కంటిచూపును మెరుగు పరుస్తుంది. శరీరానికి చలువనిస్తుంది. కడుపులో చేరిన తలవెంట్రుకలను సైతం నశింపజేస్తుంది. దీన్ని పొడికూర, పప్పు, వేపుడు మాదిరిగా వివిధ రకాలుగా వండి ఆరగించొచ్చు.



### పుదీన..

పుదీన సుగంధభరితమైంది. దీన్ని భుజించడం వల్ల మెదడుకు చురుకుదనంతో పాటు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుంది. పుదీన ఆకులను స్నానపు నీటిలో కలిపి స్నానం చేస్తే రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. పడిగడుపున పుదీన ఆకును ఆరగిస్తే గ్యాస్ సమస్యను నివారిస్తుంది. పుదీన రసంతో గొంతు నొప్పి, తలనొప్పి తగ్గుతుంది.



### ముల్లంగి ఆకు..

ముల్లంగి అనేది ఆకు కూరకన్నా దుంపగా అధిక ప్రాధాన్యం పొందింది. ముల్లంగి ఆకును కూడా కూరగా వండుకుని తినవచ్చనేది మన ప్రాంతంలో అంతగా ప్రాచుర్యంలో లేదు. ముల్లంగి సర్వరోగ నివారణిగా పేర్కొంటారు. ముల్లంగి తినడం వల్ల శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి రోగాలభారిన పడకుండా ఆరోగ్యంగా ఉండగలం. విరేచనాలకు విరుగుడులా పనిచేస్తుంది. శరీర గాయాలకు మందుగా కూడా పనిచేస్తుంది.



### మెంతికూర..

మెంతికూర రక్తపోటుకు దివ్య ఔషధం, రక్తపోటు వ్యాధి ఉన్న వారు ఎక్కువగా మెంతి కూరను తీసుకోవాలని వైద్యులు సలహాలనిస్తున్నారు. ఇది రక్తపోటును స్థిరంగా ఉంచుతుంది. ముల్లంగి, మెంతి కూర రెండు రంగరించి సేవిస్తే మూత్రాశయంలోని రాళ్లు సైతం కరిగిపోతాయి. డుతుంది. పడిగడుపున పుదీన ఆకును ఆరగిస్తే గ్యాస్ సమస్యను నివారిస్తుంది. పుదీన రసంతో గొంతు నొప్పి, తలనొప్పి తగ్గుతుంది.



# ప్రభుత్వ ఆసుపత్రి పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే



**లక్షెట్టిపేట, జూలై 8 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవ ఏర్పాట్లను మంగళవారం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ... ఈనెల 13న ప్రభుత్వాసుపత్రిని ప్రారంభించబోతున్నామని అన్నారు. ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనరసింహాతో పాటు వివిధ శాఖల మంత్రులు పాల్గొంటారని అన్నారు. అనంతరం దండేపల్లి మండలంలో పర్యటన చేసి తాళ్లపెట్ లో బహిరంగ సభ ఉంటుందని అన్నారు. ఎన్నడూ లేని విధంగా జిల్లాలో పెద్ద ఎత్తున మంత్రులు పాల్గొని ప్రభుత్వం ఆసుపత్రిని 13వ తేదీన ఉదయం 11:30 నిమిషాలకు ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన కోఆపరేటివ్ ఆర్థిక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, జిల్లా ఆర్టిఏ మెంబెర్ అంకతి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షులు పింగళి రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, పూర్ణ చందర్రావు, మాజీ కౌన్సలర్ లౌడియ సురేష్ నాయక్, రాందేని వెంకటేష్, యూత్ అధ్యక్షులు రాందేని చిన్న వెంకటేష్, బొప్పు సుమన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేల రాజు, అమీర్,హాజీ, శ్రీధర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోడలును వేదిస్తున్న మామకు జైలు

**ఆసిఫాబాద్, జూలై 8 (ప్రభాత సమాచారం)**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టీ) మండలానికి చెందిన మహిళను అసభ్య పదజాలంతో దూషిస్తూ లైంగిక వేధింపులకు గురి చేసిన మామకు ఏడేళ్ళ సాధారణ జైలు శిక్ష, 30 వేల రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి ఎంవి రమేష్ తీర్పు విలువరించినట్లు, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. సిర్పూర్ టి మండలం చీలపల్లి గ్రామానికి చెందిన మోర్లే లక్ష్మణ్ (వయసు 66 సం.,) 2015 లో హత్య కేసులో 14 సంవత్సరాల జైలు శిక్ష కోర్టు విధించింది, ఆరు సంవత్సరాలు జైలు జీవితం గడపగా, బెయిల్ పై ఇంటికి వచ్చాడు. లక్ష్మణ్ భార్య గతంలో చనిపోగా మళ్లీ రెండవ పెళ్లి చేసుకొనగా, రెండవ భార్య కూడా చనిపోయింది. జైలు నుండి బెయిల్ పై వచ్చిన తన మామ అయినా మోర్లే లక్ష్మణ్ తనను అసభ్య పదజాలంతో దూషిస్తూ, లైంగిక వాంఛ తీర్చమని అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని, కాదంటే చంపేస్తానని బెదిరిస్తున్నాడని బాధితురాలు 07/10/2024 న సిర్పూర్ టీ పోలీస్ స్టేషన్ లో చేసిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ కమలాకర్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి కోర్టులో హాజరు పరచగా పిపి జగన్మోహన్ రావు సి.డి.ఓ అండ్ లైసెనింగ్ ఆఫీసర్ రాంసింగ్ ఏఎస్ఐ సాక్ష్యం హాజరుపరచగా జడ్జిగారు సాక్షులను విచారించి నేరం రుజువు కావడంతో నిందితుడైన మోర్లే లక్ష్మణ్ కు ఏడు సంవత్సరాల జైలు శిక్ష మరియు 30 వేల రూపాయల జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు ఇచ్చారు. కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషిచేసిన కాగజ్నగర్ డిఎస్పి రామానుజం, కౌటాల సిఐ రమేష్ సిర్పూర్ (టి) ఎస్.ఐ కమలాకర్, సీడీవో బాలాజీ, ఇతర పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభిందించారు. ఈ తీర్పు లైంగిక వేధింపులకు పాల్పడే వారిపై తీవ్రమైన హెచ్చరికగా నిలుస్తుందని, మహిళల భద్రతపై పోలీస్‌శాఖ కట్టుబడి ఉందని, బాధితులు భయపడకుండా ముందుకు వచ్చి పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# విద్యార్థి సంఘాల పేరుతో బెదిరింపులు

## చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు



**మంచిర్యాల, జూలై 8 (ప్రభాత సమాచారం)**
విద్యార్థి సంఘాల పేరుతో కొంత మంది పలు పాఠశాలలను బెదిరింపులకు గురి చేసి డబ్బులు ఇవ్వా లని పాఠశాల యాజమాన్యాలను బ్లాక్‌మెయిల్ చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని ట్రస్మా జిల్లా అధ్యక్షులు దామెర్ల సిద్ధయ్యతో పాటు పాఠశాల యజమానులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భం గా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విద్యాశాఖ ఇచ్చిన గుర్తింపు ప్రకారమే పాఠశాలలు నడుపుతున్నామని కానీ కొంత మంది ఎలాంటి గుర్తింపు లేకుండా విద్యార్థి సంఘం నాయకులమని చెప్పుకుం టూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను బెదిరిస్తున్నారన్నారు. విద్యా శాఖ అధికారులు సంఘంలోని కొన్ని పాఠశాలలకు ఆర్టీఐ యాక్ట్ కింద నోటీసులు ఇస్తున్నారని ప్రైవేటు పాఠశాలలకు ఆర్టీఐ యాక్ట్ వర్తించదని చెప్పినాతమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సుమారు 60 మంది ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం కలెక్టర్‌తో పాటు రామగుండం కమి షనరేట్‌కు వినతిపత్రం అందజేశారు. ట్రస్మా నాయకులు ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కోశాధికారి ఉదారి చంద్రమోహన్‌గౌడ్, రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్‌రావు, కస్తూరి పద్మచరణ్, సురభి శరత్‌కుమార్, అఖిలేందర్‌సింగ్ పాల్గొన్నారు.



# డ్రగ్స్ యూరిన్ టెస్టింగ్ కిట్స్ పంపిణీ

**ఆసిఫాబాద్, జూలై 8 (ప్రభాత సమాచారం)**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు, మాదకద్రవ్యాల నియంత్రణ లో భాగంగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ కార్యాలయం నందు ఆసిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్ , ఆసిఫాబాద్ సబ్ డివిజన్ పోలీసు అధికారులకు 100 డ్రగ్స్ యూరిన్ టెస్టింగ్ కిట్స్ అందించారు. ఈ కిట్స్ ని ఉపయోగించి ఎవరైనా డ్రగ్స్ వాడినట్లు అనుమానం కలిగితే యూరిన్ టెస్ట్ ద్వారా వారిని గుర్తించవచ్చని, అలాంటి వారిపై కేసులు నమోదు చేసి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఎఎస్పీ అధికారులకు ఆదేశించారు.

# ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బోనాలు



**ముథోల్, జూలై 8 (ప్రభాత సమాచారం)**
బాసర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం బోనాల పండుగను నిర్వహించారు. బాసర పట్టణంలో గల దుర్గమ్మ మహంకాళి అమ్మవారి విగ్రహాలకు బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నట్లు ఆటో యూనియన్ సభ్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో ఈ బోనాల పండుగ నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.

# నగరేశ్వర ఆలయంలో హుండీ చోరీ



**కుభీర్, జూలై 8 (ప్రభాత సమాచారం)**
కుభీర్ మండలంలోని నిగువ గ్రామంలోని శ్రీ నగరేశ్వర ఆలయంలో సోమవారం అర్ధరాత్రి దొంగలు చేరబడి హుండీని పగలగొట్టి నగదును దోచుకెళ్ళినట్లు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. సుమారు పదివేల రూపాయలు నగదు ఉండి ఉండవచ్చని వారు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న కుబీర్ ఎస్సై కృష్ణారెడ్డి నిగువ గ్రామంలోని ఆలయాన్ని సందర్శించి వివరాలను గ్రామస్తులు అడిగి తెలుసుకున్నారు.

# దోమల నివారణకు చర్యలు

**నార్నూర్, జూలై 8 (ప్రభాత సమాచారం)**
వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు హెల్త్ ఎడ్యుకేటర్ రాథోడ్ రవీందర్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం ఝరి గ్రామంలోని మురికి కాలువలో ఆయిల్ బాల్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు ఆయిల్ బాల్ వేయడంతో దోమల వృద్ధిని నివారించవచ్చని అన్నారు. గ్రామాలలో పరిశుభ్రత లోపించకుండా చూడాలని స్థానికులను కోరారు. సీజీలు, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మేస్రం సోము, మాజీ సర్పంచ్, కొండపై జాకు, పంచాయతీ కార్యదర్శి సునీల్ తదితరులు ఉన్నారు.



# రోడ్డుకు మరమ్మతులు చేయాలని కుభీర్ గ్రామస్తుల రాస్తారోకో

**కుభీర్, జూలై 8 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రం కుభీర్ లో మంగళవారం గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించారు. వివేకానంద చౌక్ నుండి కుబీర్ గ్రామం లోపలికి వచ్చే రోడ్డు గుంతలు ఏర్పడి పూర్తిగా చెడిపోవడంతో వాహనాలతో పాటు కాలినడకన వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ రోడ్డు గుండా వెళ్ళేది వ్యవసాయ రైతులు, పలు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం కానరాకపోవడంతో గ్రామస్తులు మంగళవారం మూకుమ్మడిగా రోడ్డు ఎక్కారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని నినాదాలు చేస్తూ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు. విషయం తెలుసుకున్న కుభీర్ ఎస్సై కృష్ణారెడ్డి అక్కడికి చేరుకుని ఆందోళనకారులను సందాయించే ప్రయత్నం చేశారు. ప్రజలు ఆందోళన విరమింప చేయకపోవడంతో ఎస్సై బజార్ రూరల్ సీఐ నైలు నాయక్ సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న ఆయన ఆందోళనకారులను సముదాయించారు. డోదర్న రింగ్ రోడ్డు పనులను చేస్తున్న కాంట్రాక్టర్ తో మాట్లాడి గుంతలలో మొరం, వెట్ మిక్స్ తో అక్కడికి చేరుకున్న టిప్పర్లను గుంతలలో ఖాళీ చేయించారు. దీంతో తాత్కాలికంగా సమస్యకు కొంత ఊరట లభించింది. దీంతో ఆందోళన కారులు తమ ఆందోళన విరమించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వివేకానంద చౌక్ నుంచి కుభీర్ గ్రామం లోపలికి వెళ్లే రోడ్డుకు నిధులు మంజూరు చేసి శాశ్వత మరమ్మతులు చేయించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగారోడ్డు గుండా వందలాది వాహనాలు ఆగిపోయి తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ విట్టల్, మాజీ ఎంపిటిసి వసంత నాయక్, బోయిడి అభిషేక్, గులాబ్, లక్ష్మణ్, గ్రామస్తులు, రైతుల పాల్గొన్నారు.




## పవన్ 'హరిహర వీరమల్లు' ఫ్యాన్స్‌కు మరో సర్‌ప్రైజ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ఈ సినిమా జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ పీరియాడికల్ యాక్షన్ డ్రామాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాకి సంబంధించి ఓ అప్డేట్ నెట్టింట వైరల్‌గా మారింది. అదేంటో తెలుసుకునే ముందు.. ఇటీవల ఈ మూవీ నుంచి రిలీజ్ అయిన ట్రైలర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇందులో పవన్ పవర్ ఫుల్ లుక్స్ అండ్ యాక్షన్ సీన్స్ సినీ ప్రియుల్ని, అభిమానుల్ని ఎంతగానో అలరించాయి. ఈ ట్రైలర్ ఎన్నో రికార్డులను సైతం క్రియేట్ చేసింది. ఈ తరుణంలో తాజాగా మరో అప్డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరో వారం రోజుల్లో 'హరిహర వీరమల్లు' మూవీ మేకర్స్ అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. అందిన సమాచారం ప్రకారం.. ఈ మూవీకి సంబంధించిన టైటిల్ ట్రాక్ వీడియోను ఈ వారంలో రిలీజ్ చేయబోతున్నట్లు తెలిసింది. ఈ వార్తతో పవర్ స్టార్ ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. మరి ఆ వీడియో సినిమాపై ఇంకెన్ని అంచనాలు పెంచుతుందో చూడాలి. ఇదిలా ఉంటే గతంలో పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమా విడుదల తేదీ ఎట్టకేలకు ఖరారు కావడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జూలై 3న విడుదలైన ట్రైలర్‌కు విశేష స్పందన లభించింది. పవన్ కళ్యాణ్ రెండు విభిన్న షేడ్స్‌లో కనిపించి ఆకట్టుకున్నారు. ఈ సినిమాలో పవన్ చారిత్రక యోధుడిగా కనిపించనున్నారు. అయితే ఈ సినిమా ఇటీవల ఓ వివాదంలో చిక్కుకుంది. తెలంగాణలోని పలు వెనుకబడిన తరగతుల (BC) సంఘాలు, ముదిరాజ్ కమ్యూనిటీ గ్రూపులు ఈ చిత్రంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ సినిమాలో ప్రధాన పాత్ర, వీరమల్లు, తెలంగాణ జానపద వీరుడు పండుగ సాయన్నను పోలి ఉందని.. అయితే ఆయన పేరును గానీ, వారసత్వాన్ని గానీ సినిమాలో ప్రస్తావించడం లేదని ఆరోపిస్తున్నాయి. చరిత్రను వక్రీకరిస్తున్నారని, కమ్యూనిటీల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఈ సంఘాలు విమర్శిస్తున్నాయి. తమ ఆందోళనలను పరిష్కరించకుంటే సినిమా విడుదలను అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాయి.

## జ్వాలా గుత్తా పాపకు పేరు పెట్టిన అమీర్ ఖాన్!

బ్యాడ్మింటన్ స్టార్ జ్వాలా గుత్తా, నటుడు విష్ణు విశాల్ ఇటీవలే తల్లిదండ్రులు అయ్యారు. పెళ్ళైన నాలుగేళ్ళ తర్వాత.. సరిగ్గా వారి వెడ్డింగ్ యానివర్సరీ రోజు( ఏప్రిల్ 22న) ఈ జంటకు పండంటి ఆడబిడ్డ పుట్టింది. ఈ నేపథ్యంలో తాజాగా బిడ్డ నామకరణ మహోత్సవాన్ని కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య గ్రాండ్ గా నిర్వహించారు ఈ జంట. హైదరాబాద్ లో జరిగిన వేడుకకు బాలీవుడ్ స్టార్ అమీర్ ఖాన్ కూడా హాజరయ్యారు. అది మాత్రమే కాదు.. పాపకు స్వయంగా ఆయనే నామకరణం చేశారు. అమీర్.. ఆ చిన్నారికి 'మీరా' అని పేరు పెట్టారు. 'మీరా' అంటే 'శాంతి' 'షరతులు లేని ప్రేమ' అని అర్థం. ఈ విషయాన్ని నటుడు విష్ణు విశాల్ తన సోషల్ మీడియాలో ద్వారా తెలియజేస్తూ.. ఇందుకు సంబంధించిన ఫొటోలను పంచుకున్నారు. అలాగే అమీర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మా బిడ్డకు పేరు పెట్టడానికి హైదరాబాద్ వచ్చిన ఆమిర్ ఖాన్ సర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. ఆమిర్ సర్‌తో మా ప్రయాణం అద్భుతం" అని రాసుకొచ్చారు. . జ్వాలా గుత్తా కూడా అమీర్ లేనిది ఈ ప్రయాణం అసాధ్యమని, అందమైన, ఆలోచనాత్మకమైన పేరుకు ధన్యవాదాలు అని తెలిపింది. అమీర్ స్వయంగా ఈ వేడుకకు హాజరవడం, పాపకు పేరు పెట్టడం విశేషంగా మారింది. అయితే ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నటుడు విష్ణు విశాల్ అమీర్ తో తమ బాండింగ్ గురించి పంచుకున్నారు. అతడు, తన భార్య జ్వాల IVF కోసం అనేకసార్లు ప్రయత్నించి చివరికి ఆశలు వదులుకునే పరిస్థితికి వెళ్లారట. ఆ సమయంలో అమీర్ తమకు హెల్ప్ చేసినట్లు తెలిపారు. తమను ముంబైలోని ఒక వైద్యుని వద్దకు పంపి సరైన మెడికల్ గైడెన్స్ ఇచ్చారని.. అదే ఈరోజు మా సంతోషానికి కారణమైందని చెప్పారు. అంతేకాదు చికిత్స కోసం జ్వాలా ముంబైలోనే ఉండాల్సి రావడంతో 10 నెలల పాటు అమీర్ ఇంట్లోనే ఉందని.. ఆ సమయంలో అమీర్ తల్లి, ఆయన సోదరీమణులు జ్వాలను ఎంతో ప్రేమగా, జాగ్రత్తగా చూసుకున్నారని కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు.





## ట్రెడిషనల్ లుక్‌లో మెరిసిపోతున్న శ్రద్ధా..

హీరోయిన్ శ్రద్ధా శ్రీనాథ్ జెర్సీ మూవీతో తెలుగు ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. మోడల్, నటి మలయాళంలో కోహినూర్ మూవీతో సినిమాల్లోకి వచ్చింది. శ్రద్ధా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ట్రెడిషనల్ లుక్‌లో శారీలో ఉన్న ఫొటోలను షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతున్నాయి. హీరోయిన్ శ్రద్ధా శ్రీనాథ్ జెర్సీ మూవీతో తెలుగు ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. మోడల్, నటి మలయాళంలో కోహినూర్ మూవీతో సినిమాల్లోకి వచ్చింది. శ్రద్ధా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా ట్రెడిషనల్ లుక్‌లో శారీలో మెరిసిపోతున్న ఫొటోలను షేర్ చేశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## 'కింగ్‌డమ్' రిలీజ్ ప్రోమో సూపరెహే




రౌడీ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ 'కింగ్డమ్' విడుదల తేదీ ఎట్టకేలకు ఖరారైంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం జూలై 31, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మించిన ఈ సినిమాపై విజయ్ దేవరకొండ అభిమానులు, సినీ ప్రేమికులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. 'కింగ్డమ్' చిత్రం గతంలో పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. మొదట మార్చి 30న విడుదల చేయాలని ప్లాన్ చేయగా, ఆ తర్వాత మే 30కి, ఆపై జూలై 4కి వాయిదా పడింది. దేశంలో నెలకొన్న కొన్ని పరిస్థితులు, పోస్ట్ ప్రొడక్షన్ పనులలో జాప్యం వంటి కారణాలతో ఈ వాయిదాలు చోటు చేసుకున్నాయి. అయితే, తాజాగా మేకర్స్ అధికారికంగా జూలై 31ని విడుదల తేదీగా ప్రకటించారు. ఈ విడుదల తేదీ ప్రకటనతో పాటు, చిత్ర బృందం ఒక పవర్-ప్యాక్డ్ ప్రోమోను కూడా విడుదల చేసింది. ఈ ప్రోమోలో విజయ్ దేవరకొండ పోలీస్ కానిస్టేబుల్‌గా, ఖైదీగా రెండు విభిన్న షేడ్స్‌లో కనిపించి ఆకట్టుకున్నారు. ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్, హై-స్టేక్స్ డ్రామా, అద్భుతమైన విజువల్స్ ప్రేక్షకులను ఉత్సాహపరిచాయి. అనిరుధ్ రవిచందర్ సంగీతం సినిమాకు మరింత బలం చేకూర్చిందని ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, సత్యదేవ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో 'కింగ్డమ్' విడుదల కానుంది. ఈ చిత్రం విజయ్ దేవరకొండ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలుస్తుందని చిత్ర బృందం నమ్మకం వ్యక్తం చేస్తోంది. జూలై 31న ఈ 'కింగ్డమ్' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి.



# నల్లబంగారం నేలపై నేడు సమ్మె సైరన్

- కోల్‌బెల్ట్‌లోని గనుల్లో బొగ్గు ఉత్పత్తులు జరగకుండా సంఘాల ప్రయత్నం
- నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో సార్వత్రిక సమ్మెలోకి..
- విజయవంతం కోసం సింగరేణి ట్రేడ్ యూనియన్ల ప్రచారం
- ఒక్కరోజు సమ్మెతో సంస్థకు రూ.75కోట్ల నష్టం వచ్చే అవకాశం

**మంచిర్యాల, జూలై 8 (ప్రభాత సమాచారం)**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ మంగళవారం దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మెకు దిగుతున్నాయి. కార్మికుల హక్కులను హరించడమే లక్ష్యంగా ఈ కోడ్‌లను రూపొందించారని కార్మిక సంఘాల ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికులు, ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమలు, బ్యాంకింగ్, ఎల్ఐసీ, కోలిండియా, సింగరేణి, రైల్వే అన్ని రంగాల ప్రభుత్వ రంగ పరిశ్రమలు, సంస్థల ఉద్యోగులకు హక్కులు హరిస్తాయి. ముఖ్యంగా ఈ చట్టాలు పరిశ్రమల యాజమాన్యాలకు అనుకూలంగా రూపొందించారు. బ్యాంకింగ్, ఎల్ఐసీ, రైల్వే, కోల్ ఇండియా, సింగరేణి వంటి కీలక రంగాల్లోని ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొనున్నారు. ఫిక్స్‌టర్మ్ ఎంప్లాయిమెంట్ విధానం, యూనియన్ల గుర్తింపు నిబంధనలు, పింఛన్ నిబంధనల మార్పులు, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు లేకపోవడం వంటి అంశాలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. నూతన కోడ్‌లతో పది గంటల పని విధానం అమలవుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అందవు.

**కార్మికుల హక్కులు కాలరాసే చట్టాలను సమ్మెతో తిప్పికొట్టాలి**
దేశ వ్యాప్తంగా ఉద్యోగులు, కార్మికుల హక్కులు కాలరాసే నల్ల చట్టాల నాలుగు కోడ్‌లను సమ్మెతో తిప్పికొట్టాలి. లేబర్ కోడ్‌లు వెంటనే రద్దు చేసి, పోరాడి సాధించుకున్న పాత చట్టాలు అమలు చేయాలి. సింగరేణి కార్మికులు సమ్మెలో పాల్గొనాలి. బీజేపీ కార్పొరేట్ సంస్థల అనుకూల చట్టాలు వెంటనే రద్దు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు కోడ్‌లు అమలు చేయలేమని, రద్దు చేయాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలి. సింగరేణి సహా అన్ని రంగాల కార్మికులు సమ్మెలో పాల్గొని న్యాయం సాధించాల్సిన అవసరం ఉంది.
**–మిర్యాల రాజిరెడ్డి, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి**



## మస్యలపై దరఖాస్తులు అందజేయాలి

**ఆసిఫాబాద్, జూలై 8 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో సోమవారం నిర్వహించే ప్రజవాణి కార్యక్రమాన్ని జిల్లా ప్రజల సౌకర్యార్థం ప్రతీ రోజు నిర్వహించనున్నామని, ప్రజలు సమస్యలపై దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో గల జి–3లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కంట్రోల్ రూంను అదనపు కలెక్టర్ దీపక్ తివారి, అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించడం కాకుండా నూతనంగా ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్‌లో ప్రతి రోజు వివిధ సమస్యలపై ప్రజలు దరఖాస్తు అందజేయవచ్చని చెప్పారు. సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. దరఖాస్తులు సమర్పించిన వారికి రశీదులు అందజేస్తామని చెప్పారు.. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలి పారు. అనంతరం గ్రీవెన్స్ సెల్‌లో రెండు దరఖాస్తులు రాగా వాటి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత మండలాలకు పరిష్కారం కోసం పంపించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూం ఏర్పాటు

**ఆసిఫాబాద్, జూలై 8 (ప్రభాత సమాచారం)**
ప్రస్తుతం జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. స్థానికంగా మంగళవారం ఆయన మాట్లాడారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వరద పరిస్థితులను ప్రజలకు ముందస్తుగా తెలియజేసి సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ దిశగా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందన్నారు. ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూం 8500844365 నంబరును ఏర్పాటు చేశామన్నారు. సహాయం, ఇతర సౌకర్యాల కోసం ప్రజలు సంప్రదించవచ్చని. 24 గటలు అందుబాటులో ఉంటామని చెప్పారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో రాష్ట్ర విభక్తుల నిర్వహణ శాఖ ద్వారా ఐదు లక్షల రూపాయల వ్యయంతో సమకూర్చిన నాలుగు సీట్లతో కూడిన బోటు, 50 లైఫ్ జాకెట్లు, 20 రబ్బర్ ట్యూబులు, ఒక కోత యంత్రంలను జిల్లా ఎస్పీ సుభాష్ కాంతిలాల్, ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా, ఎమ్మెల్సీ దండే విఠల్, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్‌లతో కలిసి పరిశీలించి అగ్నిమాపక శాఖకు అందజేశారు.

## ఈవీఎంల భద్రతకు పటిష్ట చర్యలు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్, జూలై 8 (ప్రభాత సమాచారం)**
ఈ.వి.ఎం.ల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఈ వి ఎం గోదామ వద్ద పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 24 గంటలు సి. సి. కెమెరాలు పనిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం గోదాములోని అన్ని రిజిస్టర్లు, భద్రత ప్రమాణాలను సమీక్షించారు. అలాగే ప్రజల సౌకర్యం కోసం ప్రతిరోజు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని గ్రౌండ్ ఫ్లోర్ లో గల జి– 3లో ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ కంట్రోల్ రూమ్ ను జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్ రావు లతో కలిసి ప్రారంభించారు. జిల్లాలో నెలకొన్న వర్ష పరిస్థితుల దృష్ట్యా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు.

## మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలి

**ఆసిఫాబాద్, జూలై 8 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఇందిరా సౌర గిరిజన జల వికాసం పథకం అమలుకు మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సమగ్ర గిరిజనాభివృద్ధి పీవో ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ డివిజనల్ అటవీ శాఖాధికారి సువాంత్ బోబడేలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజనుల కోసం ఆర్ఓఎఫ్ఆర్ పోడు పట్టాలు కలిగిన అర్హత గల రైతులకు ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని ప్రారంభించామని చెప్పారు. ఈ పథకం కింద మొదటి విడతలో అర్హులైన పోడు పట్టా భూములలో సాగు నీరు అందించడం కోసం బోర్లు, వ్యవసాయ బావులను మంజూరు చేసి సౌర విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెండున్నర ఎకరాలు కలిగిన అర్హులైన రైతులకు బోరు సౌకర్యం, రెండున్నర ఎకరాల లోపు ఉన్న రైతులు ఉంటే ఇద్దరు రైతులు కలిపి బోర్లు, బా



విని నిర్మించే అవకాశం ఉందని తెలిపారు. మొత్తం ఐదు విడుతలుగా కార్యక్రమం ఉంటుందని చెప్పారు. అటవీ శాఖ నుంచి ఎలాంటి అడ్డంకులు ఉండవని ఈ పథకం అమలుకు మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి నివేదికలు అందించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, డీఆర్డీఓ దత్తారావు, జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, ఉద్యానవనాధికారి నదీం, మిషన్ భగీరథ ఈఈ సిద్దక్, విద్యుత్ శాఖ ఎస్ఈ శేషరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడిని పనిలో పెట్టుకున్న వ్యక్తిపై కేసు

**ఇంద్రవెల్లి, జూలై 8 (ప్రభాత సమాచారం)**
బాలుడిని పనిలో పెట్టుకున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఇంద్రవెల్లి ఎస్సై సాయినాథ్ తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ టీమ్ డీసీఆర్బి ఇన్స్పెక్టరులు బి. అంజమ్మ, డి. పద్మ,కార్మిక శాఖ జూనియర్ అసిస్టెంట్ దేవుబాయి, చైల్డ్ లైన్ సిబ్బంది కలిసి రెస్క్యూ చేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఇంద్రవెల్లి తవ్వకల్ ఇంజి నీరింగ్ వర్క్స్ షాప్ లో పని చేస్తున్న 16 సంవత్సరాల లోపు బాల కార్మికునితో పని చేయించుకుంటున్నారని కార్మిక శాఖ జూనియర్ అసిస్టెంట్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తవ్వకల్ ఇంజినీరింగ్ వర్క్స్ యజమాని షేక్ రెహాన్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాయినాథ్ తెలిపారు.

## పోలీసు విధులకు ఆటంకం
## నలుగురి అరెస్టు, రిమాండ్‌కు తరలిపంపు

**నేరడిగొండ, జూలై 8 (ప్రభాత సమాచారం)**
గత నెల 26వ తేదీన ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలో జాతీయ రహదారి 44పై రాస్తారోకో నిర్వహించి, పోలీసులపై దాడి చేసిన ఘటనలో కేసులో నలుగురును అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరు పోలీసులు గాయపడ్డారని వెల్లడించారు. నిందితులను 14రోజుల రిమాండ్‌కు తరలించామని పేర్కొన్నారు.

## అక్రమంగా యూరియా తరలింపు

**ఆదిలాబాద్, జూలై 8 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై ఇస్తున్న యూరి యాను తెలంగాణ రైతులకు అమ్మకుండా, అక్రమంగా బాధ్యతగల హాకా నిర్వాహకులు మహారాష్ట్రకు అధిక ధరలకు అమ్ముతున్న 2. వాహనాలను సీజ్ చేసి ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఆదిలా బాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు.

## పోచమ్మ విగ్రహం ధ్వంసం
## ఇద్దరు బైండోవర్

**తాండూర్, జూలై 8 (ప్రభాత సమాచారం)**
మండలంలోని అచ్చలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో పోచమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన కేసులో ఇద్దరిని మంగళవారం తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. అచ్చలాపూర్ గ్రామానికి చెందిన దాగం మల్లేష్, జాడి అశోక్ అనే యువకులు ఆదివారం అర్ధరాత్రి మద్యం మత్తులో విగ్రహాలను ధ్వంసం చేశారని తెలిపారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరిపి వారిని అరెస్ట్ చేసి బైండోవర్ చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.



# పులి దాడిలో లేగదూడ మృతి

**పెద్దపులి సంచారం కలకలం - కాసిపేట అడవుల్లో ఘటన - భయాందోళలో గ్రామస్తులు**

**కాసిపేట, జూలై 8 (ప్రభాత సమాచారం)**

కాసిపేట మండలంలో పెద్దపులి దాడిలో లేగ దూడ మృతి చెందిన సంఘటన కలకలం రేపింది. బెల్లంపల్లి అటవీ క్షేత్ర అధికారి సిహెచ్ పూర్ణచందర్ తెలిపిన వివరాల ప్రకారం... మంగళవారం కాసిపేట మండలం వెంకటపూర్ గ్రామానికి చెందిన రైతు బుద్దే రాజలింగుకి చెందిన లేగ దూడ పులి దాడిలో చనిపోయింది. ఈ సమాచారం తెలిసిన అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ముత్యంపల్లి సెక్షన్ పరిధిలో మల్కెపల్లి, వెంకటాపూర్ ఎంబీట్ల సరిహద్దుల్లో ఘటన ఫారెస్ట్ జరిగిందనీ అధికారులు ధ్రువీకరించారు. ఈ ప్రాంతంలో సీసీ కెమెరాలు అమర్చడంతో పెద్దపులి అడుగులు కుంట వద్ద లభించాయి. దీంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. పెద్దపులి సంచరిస్తున్నందున వెంకటపూర్, లక్ష్మీపూర్, మల్కపల్లి, పెద్దగూడ సోనాపూర్ గ్రామ ప్రజలు పంట పొలాల్లోకి వెళ్ళేటప్పుడు గుంపులుగా వెళ్లాలని అటవీ అధికారులు సూచించారు. పశువుల కాపరులు అడవిలోకి వెళ్లకుండా, బయట మేపుకోవాలని,అప్రమత్తంగా ఉండాల న్నారు. పెద్దపులి సమాచారాన్నీ ముత్యంపల్లి డిప్యూటీ ఆఫీసర్, బీట్ ఆఫీసర్లకు అందించాలని కోరారు. పులి సంచారం నేపథ్యంలో సమీప గ్రామాల్లో అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పులి దాడి ఘటనలో లేక దూడ మృతికి బాధిత రైతుకు నష్టపరిహారం కొరకు పై అధికారులకు నివేదికను పంపించినట్లు బెల్లంపల్లి అటవీ క్షేత్ర అధికారి సిహెచ్. పూర్ణచందర్ తెలిపారు. ఇక ఇప్పటినుంచి ఫారెస్ట్ అధికారులు పోలీసు సంచారంపై ఓ కన్నేసి పెడతారు. కొంతకాలంగా ప్రశాంతంగా ఉన్న కాసిపేట అటవీ ఆవరణలో పులి దాడిలో మృతి చెందిన లేగ దూడ ఘటనతో ప్రజల్లో భయాందోళన మొదలైంది. పులి సంచరిస్తున్న ప్రాంతం బెల్లంపల్లి బుగ్గ అడవులు కూడా సమీపంలోనే ఉన్నాయి. దీంతో సమీప గ్రామాలు వరిపేట, లక్ష్మీపూర్, కన్నాల గ్రామాల ప్రజలను పులి ఘటన భయ భ్రాంతులకు గురిచేస్తుంది. ఏ క్షణమైన పెద్దపులి పెద్ద బుగ్గ అడవులకు వచ్చే అవకాశం ఉందని చర్చించుకుంటున్నారు.





## నిషేధిత గడ్డిమందు పట్టివేత

**వాంకిడి, జూలై 8 (ప్రభాత సమాచారం)**

అక్రమంగా తరలిస్తున్న నిషేధిత గడ్డిమందును వాంకిడి పోలీసులు పట్టుకున్నారు. వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి ఏఎస్ఐ పోశెట్టి.. సిబ్బందితో కలిసి వాహనాలుతనిఖీ చేస్తుండగా మహారాష్ట్ర నుంచి ఆసిఫాబాద్ వైపు అనుమానాస్పదంగా వెళ్తున్న బైక్‌ను ఆపారు. తనిఖీ చేయగా వారివద్ద 40 లీటర్ల నిషేధిత గడ్డి మందు లభ్యమైంది. నిందితులను మంచిర్యాల జిల్లా భీమిని మండలానికి చెందిన ఇందురి అశోక్, ఇందురి చంద్రశేఖర్‌గా గుర్తించారు. గడ్డి మందును స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## యువకుడి ఆత్మహత్యాయత్నం

**వాంకిడి, జూలై 8 (ప్రభాత సమాచారం)**

కొమరం భీమ్ జిల్లా వాంకిడి మండలంలోని బనార్ కోసార గ్రామానికి చెందిన పవన్ (23) సోమవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పవన్ రాత్రి అతిగా మద్యం సేవించి ఇంటికి రావడంతో కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో మనస్తాపానికి గురైన పవన్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. కుటుంబ సభ్యులు గమనించి పవన్‌కు ఆసిఫాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల తరలించారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : డీఎంహెచ్ఓ మనోహర్

**నార్నూర్, జూలై 8 (ప్రభాత సమాచారం)**

వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ డీఎంహెచ్ఓ కుడ్మెత మనోహర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య వివరాలతోపాటు రికార్డులను పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పారిశుధ్యం లోపించకుండా అవగాహన కల్పించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలని ఆదేశించారు. సమస్యలుంటే నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో వైద్యాధికారి జితేందర్ రెడ్డి, సుంకన్న, వైద్య సిబ్బంది తులసీదాస్, నాందేవ్, చరణ్ తదితరులు ఉన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి వడ్డీ లేని రుణాలు




**మందమర్రి, జూలై 8 (ప్రభాత సమాచారం)**

స్వయం సహాయక సంఘాల్లోని మహిళలను వ్యాపార రంగంలో ప్రోత్సహించి ఆర్థికంగా అభివృద్ధి పథంలో తీసుకువచ్చేందుకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని ఇందిరా క్రాంతి పదం ఏపియం ఎన్ లలిత కుమారి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మహిళా సంఘాల సభ్యులనుద్దేశించి మాట్లాడారు. గ్రామాల్లోని మహిళలను గుర్తించి మహిళా పొదుపు సంఘాలలో చేర్పించడం వారికి రుణాలు ఇప్పించడంతో పాటు, వృద్ధ, వికలాంగుల సంఘాల ఏర్పాటు చేయడమే కాకుండా 15 నుండి 18 సంవత్సరాల పైబడిన కిషోర బాలికలను సంఘాలలో చేర్పించేలా మహిళా సంఘాల సభ్యులు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు అందించడంతో పాటు స్త్రీనిధి ద్వారా బ్యాంకు లింకేజి రుణాలు అందించి వ్యాపార రంగంలో ప్రోత్సహిస్తుందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సంబరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు, ప్రమాద బీమా, రుణ బీమా, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, చేపల పెంపకం, పాల డైరీలు, వంటివి ఏర్పాటు చేసి వ్యాపార రంగంలో ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ పథకాలను మహిళా సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిసిలు మోహన్, చారి, సునీత, మండల సమాఖ్య, గ్రామ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## జీవో 49ను రద్దు చేయాలి

**బెజ్జూర్, జూలై 8 (ప్రభాత సమాచారం)**

కుమ్రం భీం, ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రములోని ఆదివాసీ భవనంలో మంగళవారం ఆదివాసీ నాయకులు సమావేశమై టైగర్ కారిడార్ పేరిట జీవో 49 రద్దు చేయాలని, చెసే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని అన్నారు. ఈ సంధర్భంగా బెజ్జూర్ మండల ఆదివాసీ అధ్యక్షులు కొరేత తిరుపతి మాట్లడుతూ టైగర్ జోన్ రద్దు చేయాల్సిందే అడవినె నమ్ముకొని అడవినే దేవునిగా భావిస్తూ అడవి నీ కాపాడుకుంటూ వస్తున్న ఆదివాసిలను ఇబ్బందులకు గురి చేస్తున్నా అటవి శాఖ అధికారులూ, ఇప్పుడూ టైగర్ కారిడార్ పేరిట జీవో నం 49 నూ తీసుకొని రావటం ఇది చాల అన్యాయమని అన్నారు, చాల సందర్భాలలో పోడు భూముల విషయంలో అటవి శాఖ అధికారులు దౌర్జన్యానికి చేసినా ఘటనలు ఇప్పటికి కూడా ఆ గాయాలు మనలేదని అలాంటిది ఇప్పుడు టైగర్ జోన్ తీసుకొచ్చి ఆదివాసి హక్కులను కాలరాసే విధంగ చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

ఎన్నో సందర్భాలలో ఆదివాసులకు అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్టులు చేసినా దౌర్జన్యాలు అటవి శాఖ అధికారులు చేశారు ఇప్పుడూ టైగర్ జోన్ అమలూ చేస్తే ఆనాటి కుంరం భీం పోరాటం చేసినట్టు ఎదురు దాడులకు దిగుతామని తాడో పెడో తేల్చుకుంటామని తెలిపారు, కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చొరవ తీసుకొని టైగర్ జోన్ రద్దు చేయాలని అన్నారు, ఆదివాసి గ్రామాలలో ఇక అటవి శాఖ అధికారులూ వచ్చేదే లేదు ఆని అటవి శాఖ వారిని ఆదివాసి గ్రామాలకూ రాకూడదు అని ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కిన అటవి శాఖ అధికారులు టైగర్ జోన్ రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘం గౌరవ అధ్యక్షులు సిడం సక్కరం, ఆదివాసీ కోయ సంక్షేమ సంఘం కొమురం భీం జిల్లా కన్వనర్ సోయం చిన్నన, బేజ్జుర్ మండల సర్ మెడి కొడప శంకర్, ఆదివాసి సంఘ నాయకులు, తుడుందెబ్బ నాయకులు, గొండ్వానా పంచాయితి రాయ్ సెంటర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువతిని వేధిస్తున్న డాక్టర్ పై కేసు నమోదు, అరెస్టు

**ఇచ్చోడ, జూలై 8 (ప్రభాత సమాచారం)**

వైద్య వృత్తిలో ఉంటూ సమాజానికి ఆదర్శంగా ఉండాల్సిన ఓ వైద్యుడు ఓ యువతిని పెళ్లి చేసుకోవాలని బలవంతంగా ఒత్తిడి తీసుకోచ్చాడు. ఈ విషయంపై యువతి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కటకటాల పాలైన సంఘటన ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇచ్చోడ మండల కేంద్రంలో గల బయల్ బజార్ కాలనీలో నివాసం ఉంటున్న సయ్యద్ ఆసిమ్(41) మెడికల్ ఆఫీసర్ గా( ఆర్ఐఎంఎస్) ఆదిలాబాద్‌లో విధులు నిర్వహిస్తున్నారు. నాలుగు నెలలు గా ఓ యువతిని పెళ్లి పేరుతో వేదిస్తూ ప్రేమించాలని బలవంతంగా ఒత్తిడి చేస్తుండటమే కాక గ్రామంలో ఇరుగుపొరుగు వారికి బంధువులకు చుట్టాలకు, గ్రామంలో నేనే పెళ్లి చేసుకుంటానని బహిరంగంగా ప్రకటిస్తున్నాడని, దీంతో యువతి కుటుంబీకులు మనస్థాపానికి గురై య్యారు. పరువు ప్రతిష్టలకు భంగం వాటిల్లుతుందని పేర్కొన్నారు. గతంలో కూడా ఇలా వేధించడంతో అమ్మాయి బంధువులు గతంలో కూడా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. అయిన సయ్యద్ ఆసిఫ్ ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాకపోవడంతో మళ్ళీ 12 రోజులుగా యువతిని పెళ్లి పేరుతో వేధిస్తున్నాడని ఇతని చర్యల మూలంగా వచ్చే పెళ్లి సంబంధాలన్నీ క్యాన్సిల్ అవుతున్నాయని యువతి తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ విషయంపై పోలీసులకు న్యాయం చేయాలని వారు ఫిర్యాదు చేయడంతో సీఐ బండారి రాజు క్రైమ్ నెంబర్ 219,74,79 సెక్షన్‌లో కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పేదలకు ఒక వరం లాంటిది





## కల్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**కడెం, జూలై 8 (ప్రభాత సమాచారం)**

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను నెలకొల్పోతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం కడెం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మండల కేంద్రంతో పాటు మాసాయిపేట గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో పల్లెల్లో దవాఖానాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని,ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. పంట పొలాలలో పని చేసే రైతన్నలు వర్షాలు కురిసే సమయంలో చెనుల్లోకి వెళ్లోదని సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వ పని చేస్తుందని, ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెం.49తో ఆదివాసీ హక్కులకు విఘాతం

## జీవో రద్దు చేసి ఆదివాసీ హక్కులను కాపాడాలి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మనుకోరిన మాజీ ఎంపీ సోయం బాపూరావు





**ఆదిలాబాద్, జూలై 8 (ప్రభాత సమాచారం)**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ కన్జర్వేషన్ జోన్ పేరిట జారీచేసిన జీవో నెం.49 ఆదివాసీ హక్కులకు విఘాతం కలిగిస్తుందని, ఈ జీవో అమలు అయితే ఆదివాసీ గిరిజనుల మునుగడ ప్రశ్నార్థకంగా మారనుందని మాజీ ఎంపీ, ఆదివాసీ సంఘాల ఉద్యమ నేత సోయం బాపూరావు అన్నారు. మంగళవారం మధ్యాహ్నం తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఆదివాసీ సంఘాల నేతలు రాజు భవన్ లో కలిసి ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.49ను రద్దు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. కొమురం భీం జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డివిజన్లను ఏకపక్షంగా టైగర్ కన్జర్వేషన్‌లో కలపడం వల్ల అటవీ భూములను నమ్ము కొని బతికే గిరిజనుల హక్కులకు భంగం వాటిల్లు తుందని సోయం బాపూరావు గవర్నర్ దృష్టికి తెచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పోడు భూముల సమ స్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు ముందుకు వస్తున్న క్రమంలో జీవో నెం.49 జారీ చేయడం తగదని సూచించారు. ఇప్పటికే ఈ జిల్లాలో ఆ జీవోను రద్దు చేయాలని ఆందోళనలు చేస్తున్నారని, ఏకపక్షంగా జారీ చేసిన జీవో వల్ల ఈ జిల్లాలోని 339 ప్రభావిత గ్రామాల్లో గిరిజన, గిరిజనేతరులు ఆందోళన చెందుతున్నారన్నారు. టైగర్ కన్జర్వేషన్ జోన్ జీవో వల్ల తలెత్తే పరిణామాల గురించి గవర్నర్ అడిగి తెలుసుకోవడమే గాక ప్రభుత్వానికి నివేదిస్తానని హామీ ఇచ్చినట్టు సోయం బాపూరావు తెలిపారు. గవర్నర్ ను కలిసిన వారిలో సోయం బాపూరావుతో పాటు జాతీయ అఖిల భారతీయ గోండ్వానా మహాసభ ఉపాధ్యక్షులు సిడం అర్జు మాస్టర్, జిల్లా మేడి కురిసేంగా మోతిరాం, రాజ్ గోండ్ రాష్ట్ర కార్యదర్శి పెందూర్ సుధాకర్, రాజ్ గోండ్ సేవ సమితి జిల్లా కార్యదర్శి మాడవి నర్సింగ్ రావు, తిర్యాణి మండల సర్ మేడి అడసాను, మాజీ ఎంపీటీసీ ఉప మేడి ఆత్రం లింగు, రాజ్ గోండ్ సేవ సమితి జిల్లా ప్రచార కార్యదర్శి ఆత్రం చందన్ షా, ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షులు ఆత్రం రకు, మానవ హక్కుల సంగం జిల్లా అధ్యక్షులు ఆత్రం లింగారావ్ తదితరులున్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# దొరికిన నగదు పోలీసులకు అప్పగింత

## అభినందించిన ఎస్పీ జానకి షర్మిల

**నిర్మల్, జూలై 8 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని ఆదర్శనగర్‌కు చెందిన విజయ్ కుమార్ అనే వ్యక్తి తన నిజాయితీతో అందరికీ ఆదర్శంగా నిలిచారు. బస్టాండ్ నుంచి ఇంటికి వెళ్తున్న సమయంలో జిల్లాలోని కోర్టు వద్ద బైక్‌పై వెళ్తున్న ఓ వ్యక్తి అనుకోకుండా రెండు లక్షల నలభై ఎనిమిది వేల రూపాయల నగదును కింద పడేసుకున్నారు. గమనించిన విజయ్ కుమార్ వెంటనే ఆ వాహనదారుని పలుమార్లు పిలిచినా, ఆయన పట్టించుకోకుండా ముందుకు వెళ్లిపోయారు. దీంతో ఆయన వెంటనే ఈ విషయాన్ని ఇంటలిజెన్స్ ఎస్ఐ సాయనరావ్‌కు తెలియజేసి దొరికిన నగదును అప్పజెప్పాడు. ఆయన నిజాయితీని జిల్లా ఎస్పీ జానకి షర్మిల హర్షిస్తూ విజయ్ కుమార్ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ... ఇలాంటి నిజాయితీ గల వ్యక్తులు సమాజానికి ఆదర్శం అని పేర్కొన్నారు.

## బాసరలో వేడుకగా గురుపౌర్ణమి

# ఉత్సవలు ప్రారంభం



**ముథోల్, జూలై 8 (ప్రభాత సమాచారం)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చదవుల తలి కొలువైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి సన్నిధిలో మంగళవారం వైభవంగా గురు పౌర్ణమి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున అమ్మవారి ఆలయం తో పాటు శ్రీ వేద వ్యాసాల ఆలయం లో వేద వ్యాస మహర్షికి అర్చకులు వేద పండితులు ప్రత్యేక అభిషేక అర్చన పూజలు నిర్వహించారు. ఉదయం 9 గంటలకు అమ్మవారి ఆలయం నుండి శ్రీ వేద వ్యాస ఆలయం వరకు మంగళవాయిద్యాలతో అర్చకులు పండితులు వ్యాస ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో ఆలయ ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి అర్చకులు వేద పండితులు శాంతి మంత్ర పఠనం ,ఉత్సవ సంకల్పం, గణపతి పూజ, పుణ్యా హవచనం, ఋత్విగ్వరణము అగ్నిస్థాపన చేసి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. అనంతరం వేద పండితులు వేద పారాయణం నిర్వహించారు. స్థాపితా దేవత పూజ నీరాజనం మంత్రపుష్పాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ఈవో సుధాకర్ రెడ్డి, ఆలయ వంశపారంపర్య సభ్యుడు శరత్ పాఠక్, అర్చకులు వేదపండితులు భక్తులు పాల్గొన్నారు.





# సమస్యల పరిష్కారానికే మార్నింగ్ వాక్

**జన్నారం, జూలై 8 (ప్రభాత సమాచారం)**

ప్రజా సమస్యల పరిష్కారానికే మార్నింగ్ వాక్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్య లు తెలుసుకుంటూ అప్పటికప్పుడే పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ఖా నాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండలం లోని పొన్కల్ గ్రామంలో మార్నింగ్‌వాక్ కార్యక్రమాన్ని (పొద్దుపొడుపు బొజ్జ న అడుగు) కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా గ్రామంలో డ్రైనేజీల స మస్య, సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీరు సమస్యతో పాటు ప్రజలకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలు వినడంతో పాటు వారికి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే వారికి అర్థమయ్యే విధంగా వివరించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు రాని వారికి రాలేదన్న కొంత మంది ఫిర్యాదుల మేరకు వారికి రెండో విడతలో ఇచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చా రు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమ పథకాలను శ్రీకారం చుట్టి ఆచరణలో పెడుతుందన్నారు. తన ఐదేళ్ల కా లంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సమస్యలు లేకుండా చూస్తా నని హామీ ఇచ్చారు. వారి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనా రాయణ, కాంగ్రెస్ నాయకులు ముజాఫర్ అలీ, సయ్యద్ ఫసియుల్లా, మోహ న్‌రెడ్డి, ఇసాక్, నందు నాయక్, ఇంధయ్య, రమేశ్, సుధీర్, గంగన్నయాదవ్‌తో పాటు పాల్గొన్నారు.